మైనార్టీ గురుకుల విద్యార్థులకు ఇఫ్తార్ విందు





# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd


ముదిరాజ్ సంఘానికి చెందిన యాట నాగమణి మృతిపై మాజీ కౌన్సిలర్ పరామర్శ





Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 68 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శుక్రవారం 06 మార్చి 2026


## గోదావరి పుష్కరాల కోసం తెలంగాణ
# కేబినెట్ సబ్ కమిటీ

**కమిటీ చైర్మన్‌గా మంత్రి శ్రీధర్ బాబు.. కన్వీనర్‌గా దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి**

**గోదావరి పుష్కరాల నిర్వహణపై 9 మందితో కూడిన కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు**

**2027 జూలై 23 నుంచి ప్రారంభం కానున్న గోదావరి పుష్కరాలు**

**ప్రధాన ఆలయాలు, ఘాట్ల వద్ద శాశ్వత ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్ ఆదేశం**

**కేంద్రం నుంచి ప్రత్యేక నిధులు, ప్యాకేజీ కోసం ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న ప్రభుత్వం**

**హైదరాబాద్,మార్చి 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో ప్రతిష్ఠాత్మకంగా జరగనున్న గోదావరి పుష్కరాలకు (2027) ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు ప్రారంభించింది. 'దక్షిణ కుంభమేళా'గా పిలిచే ఈ



మహా క్రతువు నిర్వహణ, ఏర్పాట్ల పర్యవేక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది మంది సభ్యులతో కూడిన కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీకి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చైర్మన్‌గా వ్యవహరిస్తారు. కమిటీ సభ్యులుగా మంత్రులు కోమటిరెడ్డి వెంకటిరెడ్డి మిగతా2లో...



## రెండు రాజ్యసభ స్థానాలకు
# కాంగ్రెస్ నామినేషన్

**అభిషేక్ సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి నామినేషన్ పత్రాల దాఖలు**

సీఎం రేవంత్ రెడ్డికి సన్నిహితుడైన నరేందర్ రెడ్డికి దక్కిన అవకాశం

అసెంబ్లీలో కాంగ్రెస్‌కు పూర్తి బలం.. ఏకగ్రీవ ఎన్నిక లాంఛనమే

ఈ నెల 16న ఎన్నికలు.. నామినేషన్లకు నేడే చివరి రోజు



**హైదరాబాద్,మార్చి 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ నుంచి ఖాళీ అవుతున్న రెండు రాజ్యసభ స్థానాలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ, సీఎం రేవంత్ రెడ్డి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఇవాళ నామినేషన్లు దాఖలు చేశారు. శాసనసభా వ్యవహారాల మంత్రి డి. శ్రీధర్ బాబు నాయకత్వంలో వీరు తెలంగాణ అసెంబ్లీలో రిటర్నింగ్ అధికారి ఉపేందర్ రెడ్డికి తమ నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, పలువురు మంత్రులు, కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నేతలు హాజరయ్యారు. మిగతాది 2లో...



# ముగిసిన నితీశ్ శకం

**రాజ్యసభకు నామినేషన్ వేసిన నితీశ్ కుమార్**

**బీహార్ సీఎం పదవిని చేపట్టబోతున్న బీజేపీ!**

**సీఎం రేసులో సామ్రాట్ , నిత్యానంద , దిలీప్ జైస్వాల్**

**పాట్నా,మార్చి 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** బీహార్ రాజకీయాల్లో సుదీర్ఘ కాలం పాటు ముఖ్యమంత్రిగా చక్రం తిప్పిన నితీశ్ కుమార్, రాష్ట్ర రాజకీయాల నుంచి తప్పుకుని జాతీయ రాజకీయాల వైపు అడుగులు వేయడం ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేసిన నేపథ్యంలో ఆయన త్వరలోనే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయనున్నారు. మిగతా2లో...

# తెలంగాణలో భానుడి భగభగ...

**హైదరాబాద్,మార్చి 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. భానుడి భగభగతో పగటిపూట ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. మార్చి మొదటి వారంలోనే ఎండలు తీవ్రస్థాయికి చేరుకుంటున్నాయి. గురువారం ములుగు జిల్లా మంగపేటలో మిగతా2లో......



**ములుగులో 39 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు**

**పెరుగుతున్న పగటిపూట ఉష్ణోగ్రతలు**

**ఆదిలాబాద్, ఖమ్మం, జగిత్యాలలో అత్యధిక ఉష్ణోగ్రతలు**

**వృద్ధులు, పిల్లలు జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ సూచన**

# మూసీ పేరుతో దోపిడీ

**బీఆర్‌ఎస్ హయాంలో ఐదున్నర కిలోమీటర్ల పొడవున సుందరీకరణ పనులు చేశామన్న కేటీఆర్**

**ప్రజల ఆస్తులకు నష్టం చేయకుండా అభివృద్ధి చేయవచ్చని నిరూపించామన్న కేటీఆర్**

**సుందరీకరణ పనులు తమకు అప్పగిస్తే రూ.16 వేల కోట్లకే చేసి చూపిస్తామని సవాల్**

**హైదరాబాద్,మార్చి 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** విధ్వంసం చేయకుండా, ఎవరి ఇళ్లు కూల్చకుండా కూడా అభివృద్ధి, సుందరీకరణ పనులు చేయవచ్చని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మిగతా2లో...



# తెలుగు రాష్ట్రాల్లో టెన్త్ పరీక్షలకు రెడీ

**తెలంగాణలో 14 నుంచి, ఏపిలో 16 నుంచి పరీక్షలు**

**వాట్సాప్ ద్వారా హాల్‌టిక్కెట్లు డౌన్‌లోడ్‌కు అవకాశం**

**హైదరాబాద్,మార్చి 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలుగు రాష్ట్రాల్లో పదో తరగతి పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు విడుదలయ్యాయి. తెలంగాణలో మార్చి14 నుంచి.. ఏపీలో16 నుంచి టెన్త్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఈ పరీక్షలకు ఇంకా కొన్ని రోజులు మాత్రమే గడువు ఉంది. దీంతో ఆయా రాష్ట్రాల ఎస్-ఎస్సీ బోర్డులు మిగతా2లో...



# చర్చలు, దౌత్యంతోనే సమస్యలకు పరిష్కారం

**ఫిన్లాండ్ అధ్యక్షుడు స్టబ్‌తో ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు**

**ఉగ్రవాద నిర్మూలనే ఇరువురి ఉమ్మడి లక్ష్యం అని ప్రకటన**

**వలసలు, మొబిలిటీపై భారత్, ఫిన్లాండ్ కీలక ఒప్పందం**

**విద్యా రంగంలో పరస్పర సహకారానికి నిర్ణయం**

**న్యూ ఢిల్లీ,మార్చి 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో భారత్ మరోసారి శాంతి మంత్రం జపించింది. కేవలం సైనిక చర్యలతో ఏ సమస్యా పరిష్కారం కాదని, చర్చలు, దౌత్యమే సరైన మార్గమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. గురువారం నాడు ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్‌తో ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు జరిపారు. అనంతరం ఇరువురు నేతలు సంయుక్తంగా మీడియాతో మాట్లాడారు.

మిగతా2లో...



## కుటుంబ నియంత్రణ నుంచి
# జనాభా పెరుగుదల లక్ష్యం

**దేశంలో తగ్గుతున్న ఫర్టిలిటీ రేటు**


**రాష్ట్రంలో ఏటా 6.70 లక్షల జననాలు నమోదు**

**2047 నాటికి జనాభాలో 23 శాతం మంది వృద్ధులు**

**ఫెర్టిలిటీ సమస్యలతో బాధపడేవారికి ప్రభుత్వం ప్రోత్సాహం**

**పాపులేషన్ పాలసీపై చర్చ జరగాలి**

**అసెంబ్లీలో డ్రాఫ్ట్ ప్రవేశ పెట్టిన సిఎం చంద్రబాబు**



**అమరావతి,మార్చి 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** జపాన్, దక్షిణ కొరియా, ఇటలీ లాంటి దేశాల్లో ఫెర్టిలిటీ రేట్ తగ్గుతోందని.. భారత్‌తో పాటు ఏపీ లాంటి రాష్ట్రాల్లోనూ ఈ తరహా పరిస్థితే నెలకొందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ప్రస్తుతం రాష్ట్రంలో టోటల్ ఫెర్టిలిటీ రేట్ 1.5గా ఉందని.. 1993లో ఇది 3.0గా నమోదైందని సీఎం వివరించారు. టీఎఫ్ఆర్ వేగంగా తగ్గితే పని చేసే వయస్సులో ఉన్నవారి సంఖ్య గణనీయంగా తగ్గి, ఆర్థిక వృద్ధి మందగిస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వం జోక్యం చేసుకోకపోతే ఆర్థిక వ్యవస్థకు నష్టం మిగతా2లో...




# టీ20 వరల్డ్ కప్ ఫైనల్‌కు చేరిన భారత్...

- బెతెల్ మెరుపు సెంచరీ వృథా
- ముంబై వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన సెమీఫైనల్లో భారత్ విజయం
- మొదట బ్యాటింగ్ చేసి 253 పరుగుల భారీ స్కోరు సాధించిన టీమిండియా
- భారత్ తరపున సంజు శాంసన్, ఇంగ్లండ్ తరపున బెతెల్ మెరుపు ఇన్నింగ్స్
- ఆఖరి ఓవర్లో ఉత్కంఠ నడుమ 7 పరుగుల తేడాతో ఇంగ్లండ్ ఓటమి

## తెలంగాణలో భానుడి భగభగ...

**(మొదటి పేజీ తరువాయి)**

అత్యధికంగా 39 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఆదిలాబాద్, ఖమ్మం, జగిత్యాలలో 38.9 డిగ్రీలు, మంచిర్యాలలో 38.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. వృద్ధులు, పిల్లలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ములుగు, ఆదిలాబాద్, జగిత్యాల, ఖమ్మం, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, కుమురంభీమ్, నాగర్ కర్నూలు, నిజామాబాద్ తదితర జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్, సిద్దిపేట తదితర జిల్లాల్లో 37 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

# ముగిసిన నితీశ్ శకం



**(మొదటి పేజీ తరువాయి)**

ఈ నేపథ్యంలో, బీహార్ తదుపరి ముఖ్యమంత్రి ఎవరనే చర్చ పెద్ద ఎత్తున జరుగుతోంది.

ప్రస్తుత అంచనాల ప్రకారం, కొత్త ప్రభుత్వంలో బీజేపీ ముఖ్యమంత్రి పదవిని దక్కించుకోనుంది. ఈ రేసులో ప్రధానంగా ముగ్గురు నేతల పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. వారు ఎవరంటే...?

సామ్రాట్ చౌదరి: ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రిగా ఉన్న సామ్రాట్ చౌదరి సీఎం రేసులో అందరికంటే ముందున్నారు. ఓబీసీ (కుష్వాహా) సామాజికవర్గానికి చెందిన ఆయనకు పార్టీలో, ప్రభుత్వంలో పట్టు ఉండటం ప్లస్ పాయింట్.నిత్యానంద రాయ్: కేంద్ర మంత్రిగా ఉన్న నిత్యానంద రాయ్ పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తోంది. యాదవ సామాజికవర్గానికి చెందిన ఈయనను సీఎంగా చేయడం ద్వారా, ఆర్జేడీ (తేజస్వి యాదవ్) ఓటు బ్యాంకుకు గండి కొట్టాలని బీజేపీ భావిస్తోంది. అమిత్ షాతో నిత్యానంద రాయ్ కు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి.దిలీప్ జైశ్వాల్: బీహార్ మంత్రి దిలీప్ జైశ్వాల్ పేరు కూడా పరిశీలనలో ఉంది. వైశ్య సామాజికవర్గానికి చెందిన ఈయనకు పార్టీ అధిష్ఠానం వద్ద మంచి గుర్తింపు ఉంది.

## తెలుగు రాష్ట్రాల్లో టెన్త్ పరీక్షలకు రెడీ

**(మొదటి పేజీ తరువాయి)**

పరీక్షల హాల్‌టికెట్లను గురువారం విడుదల చేశాయి. వివిధ విభాగాలకు చెందిన విద్యార్థుల హాల్ టికెట్లను వెబ్‌సైట్‌లలో వేర్వేరుగా అందుబాటులో అధికారులు ఉంచారు. తెలంగాణలో విద్యార్థులు తమ హాల్‌టికెట్లను బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ అధికారిక వెబ్‌సైట్ , ఏపీ విద్యార్థులు వాట్సాప్‌లో హాల్ టికెట్లు పొందవచ్చు. ఇక ఏపీ విద్యార్థులు మనమిత్ర (వాట్సాప్ నంబర్ 9552300009) లేదా లీప్ యాప్ ద్వారా.. అలాగే తెలంగాణ విద్యార్థులు వాట్సప్ నంబర్ (8096958096) ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అలా కుదరకుంటే.. సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల వద్ద నుంచి కూడా ఈ పరీక్ష హాల్ టికెట్లను విద్యార్థులు పొందవచ్చు. తెలంగాణ అభ్యర్థులు 8096958096 వాట్సప్ నంబర్‌కు హాయ్ అని సందేశం చేయగానే మీ ఫోన్‌కి వెల్‌కమ్‌టూ మీ సేవ అని వస్తుంది. చాట్‌లో టైప్ చేసి మెసేజ్ చేయండి. మీ మొబైల్‌కు ఒక లింక్ వస్తుంది. ఆ లింక్‌ను ఓపెన్ చేసి జిల్లా, పాఠశాల పేరును ఎంచుకోండి.

విద్యార్థి పేరు, పుట్టిన తేదీ నమోదు చేస్తే హాల్‌టికెట్ మీ ఫోన్‌లోనే వస్తుంది. ఈ హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసి భద్రపరుచుకోండి. ఏపీలో వాట్సప్‌లో డౌన్‌లోడ్ ఇలా.. మీ ఫోన్‌లో 552300009 నంబర్‌కు హాయ్ అని మెసేజ్ పంపాలి. సర్వీస్ సెలక్షన్ అనే ఆప్షన్ వస్తుంది. ఎడ్యుకేషన్ సర్వీసెస్‌ను ఎంచుకోండి.అక్కడ ఎస్ఎస్సీ హాల్‌టికెట్ అనే ఆప్షన్‌ను సెలక్ట్ చేసుకోవాలి. అప్లికేషన్ నంబర్/ చైల్డ్ ఐడీతోపాటు పుట్టిన తేదీ వివరాలను ఎంటర్ చేయాలి. రెగ్యులర్/ప్రైవేట్/ ఓఎస్ఎస్‌సీ రెగ్యులర్/ఒకేషనల్‌లలో మీకు సంబంధించిన కేటగిరీని ఎంచుకొని కన్‌ఫర్మ్ చేయాలి. ఆ తర్వాత కొన్ని నిమిషాలకు హాల్‌టికెట్ మీ వాట్సప్ నంబర్‌కే వస్తుంది. ఈ హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసి భద్రపరుచుకోవాలని సూచించారు.

## టీ20 వరల్డ్ కప్ ఫైనల్‌కు చేరిన భారత్...



**ముంబై, మార్చి 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** ముంబైలోని వాంఖడే స్టేడియం వేదికగా జరిగిన ఐసీసీ పురుషుల టీ20 వరల్డ్ కప్ 2026 రెండో సెమీఫైనల్లో పరుగుల వరద పారింది. ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగిన ఈ హైస్కోరింగ్ సమరంలో ఇంగ్లండ్‌పై భారత్ 7 పరుగుల తేడాతో విజయం సాధించి ఫైనల్ లోకి ప్రవేశించింది. ఇంగ్లండ్ బ్యాటర్ జాకబ్ బెతెల్ (105) వీరోచిత సెంచరీతో పోరాడినప్పటికీ, ఆఖరి ఓవర్లో రనౌట్ రూపంలో వెనుతిరగడంతో ఇంగ్లండ్ ఆశలు ఆవిరయ్యాయి.254 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్ కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఓపెనర్ ఫిల్ సాల్ట్ (5), కెప్టెన్ బట్లర్ (25), హ్యారీ బ్రూక్ (7) త్వరగానే పెవిలియన్ చేరారు. ఈ దశలో జాకబ్ బెతెల్ ఒంటరి పోరాటం చేశాడు. భారత బౌలర్లపై విరుచుకుపడుతూ కేవలం 48 బంతుల్లో 8 ఫోర్లు, 7 సిక్సర్లతో 105 పరుగులు చేసి మ్యాచ్ ను మలుపు తిప్పాడు. అతనికి విల్ జాక్స్ (35) చక్కటి సహకారం అందించాడు. వీరిద్దరి దూకుడుతో ఒకానొక దశలో ఇంగ్లండ్ గెలిచేలా కనిపించింది. అయితే ఆఖరి ఓవర్లో ఇంగ్లండ్ విజయానికి 30 పరుగులు అవసరం కాగా, శివమ్ దూబే బౌలింగ్ కు దిగాడు. మొదటి బంతికే డేంజర్ మ్యాన్ బెతెల్ రనౌట్ కావడంతో మ్యాచ్ భారత్ వైపు తిరిగింది. జోఫ్రా ఆర్చర్ చివర్లో వరుసగా మూడు సిక్సర్లు బాదినప్పటికీ, అప్పటికే ఆలస్యం కావడంతో ఇంగ్లండ్ 246 పరుగులకే పరిమితమైంది. మొత్తమ్మీద ఇంగ్లండ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 246 పరుగులు చేసింది. భారత బౌలర్లలో హార్దిక్ పాండ్యా 2 వికెట్లు తీయగా, బుమ్రా, అర్ష్‌దీప్, అక్షర్, వరుణ్ తలో వికెట్ పడగొట్టారు. అంతకుముందు, టాస్ గెలిచిన ఇంగ్లండ్ బౌలింగ్ ఎంచుకోగా, భారత బ్యాటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగారు. ఓపెనర్ సంజు శాంసన్ ఇంగ్లండ్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. కేవలం 42 బంతుల్లోనే 8 ఫోర్లు, 7 సిక్సర్లతో 89 పరుగులు చేసి ఇన్నింగ్స్ కు గట్టి పునాది వేశాడు. మరోవైపు ఇషాన్ కిషన్ (39), శివమ్ దూబే (43) దూకుడుగా ఆడగా, చివర్లో తిలక్ వర్మ (7 బంతుల్లో 21), హార్దిక్ పాండ్యా (27) మెరుపులతో భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 253 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఇంగ్లండ్ బౌలర్లలో ఆర్చర్ 61 పరుగులు సమర్పించుకోగా, జాక్స్, రషీద్ చెరో రెండు వికెట్లు తీశారు.ఈ విజయంతో భారత్ టైటిల్ పోరుకు సిద్ధమైంది. టీ20 ప్రపంచకప్ లో టీమిండియా వరుసగా రెండోసారి ఫైనల్ చేరింది. 2024లో టీమిండియా ఛాంపియన్ గా నిలవడం తెలిసిందే. ఇక, టీ20 వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ లో టీమిండియా.... న్యూజిలాండ్ తో అమీతుమీ తేల్చుకోనుంది. ఈ టైటిల్ సమరం మార్చి 8న అహ్మదాబాద్‌లో జరగనుంది.

# చర్చలు, దౌత్యంతోనే సమస్యలకు పరిష్కారం

**(మొదటి పేజీ తరువాయి)**

ఈ సందర్భంగా పశ్చిమాసియా, ఉక్రెయిన్‌లలో నెలకొన్న ఘర్షణలను ముగించేందుకు జరిగే ప్రతి ప్రయత్నానికి భారత్ మద్దతు ఇస్తుందని మోదీ హామీ ఇచ్చారు. చట్టం, న్యాయం, ప్రజాస్వామ్య విలువలపై భారత్, ఫిన్లాండ్‌లకు ఒకే రకమైన అభిప్రాయం ఉందని ఆయన తెలిపారు.

ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడానికి అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణలు అత్యవసరమని ఇరువురు నేతలు ఏకాభిప్రాయానికి వచ్చారు. ఉగ్రవాదాన్ని అన్ని రూపాల్లోనూ నిర్మూలించడమే తమ ఉమ్మడి లక్ష్యమని మోదీ పేర్కొన్నారు. ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ 'ఐరన్‌మ్యాన్ ట్రయాథ్లాన్' పూర్తి చేయడాన్ని ప్రస్తావిస్తూ మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "మీరు ఐరన్‌మ్యాన్ ట్రయాథ్లాన్ పూర్తి చేశారు.. మీలాంటి శక్తివంతమైన నాయకత్వంతో భారత్, ఫిన్లాండ్ కూడా ఇన్నోవేషన్, డిజిటల్, సస్టైనబిలిటీ అనే కొత్త 'ట్రయాథ్లాన్'ను సాధిస్తాయని నాకు నమ్మకం ఉంది" అని మోదీ చమత్కరించారు.

**కొత్త శకంలో భారత్-యూరప్ బంధం**

ప్రస్తుతం ప్రపంచం అస్థిరత, అనిశ్చితి మధ్య ఉందని, ఉక్రెయిన్ నుంచి పశ్చిమాసియా వరకు అనేక ప్రాంతాల్లో ఘర్షణలు కొనసాగుతున్నాయని మోదీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రపంచంలోని రెండు పెద్ద దౌత్య శక్తులైన భారత్, యూరప్ మధ్య సంబంధాలు స్వర్ణయుగంలోకి ప్రవేశిస్తున్నాయని ఆయన అభివర్ణించారు. 2026 ప్రారంభంలో కుదిరిన చారిత్రాత్మక 'ఇండియా-యూరోపియన్ యూనియన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం' గురించి ప్రధాని ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ ఒప్పందం ద్వారా భారత్, ఫిన్లాండ్ మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతిక సహకారం మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**కీలక ఒప్పందాలపై సంతకాలు**

ఇరు దేశాల మధ్య ఆవిష్కరణల వ్యవస్థను అనుసంధానించేందుకు సమగ్ర 'మైగ్రేషన్ అండ్ మొబిలిటీ' (వలసలు మరియు రాకపోకల) ఒప్పందంపై సంతకాలు చేసినట్లు ప్రధాని ప్రకటించారు. భారతీయ విద్యార్థులకు, ప్రతిభావంతులకు ఫిన్లాండ్ ఇప్పుడు ఒక ప్రాధాన్య గమ్యస్థానంగా మారుతోందన్నారు. ఈ ఒప్పందం వల్ల ఇరు దేశాల మధ్య పరిశోధనలు, స్టార్టప్ సహకారం మరింత బలపడుతుందని తెలిపారు. విద్యా రంగంలో ఫిన్లాండ్ ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తోందని కొనియాడిన మోదీ.. ఉపాధ్యాయ శిక్షణ, స్కూల్-టు-స్కూల్ భాగస్వామ్యం, భవిష్యత్ విద్యా విధానాలపై సహకారాన్ని విస్తరించుకోవడానికి అంగీకరించినట్లు వెల్లడించారు. నార్డిక్ ప్రాంతంలో ఫిన్లాండ్ భారత్‌కు ముఖ్యమైన భాగస్వామి అని, ఆర్కిటిక్, ధృవ ప్రాంతాల పరిశోధనల్లోనూ తమ సహకారం కొనసాగుతుందని మోదీ స్పష్టం చేశారు.

# రెండు రాజ్యసభ స్థానాలకు కాంగ్రెస్ నామినేషన్

**(మొదటి పేజీ తరువాయి)**

అంతకుముందు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) ఈ ఇద్దరి పేర్లను అధికారికంగా ప్రకటించింది. జాతీయ స్థాయిలో పార్టీకి న్యాయపరమైన అంశాల్లో కీలకంగా వ్యవహరిస్తున్న సుప్రీంకోర్టు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీకి కాంగ్రెస్ అధిష్ఠానం మరోసారి అవకాశం కల్పించింది. ఆయన వాగ్ధాటి, పార్లమెంటులో చురుకైన పాత్ర పార్టీకి ఆస్తిగా భావిస్తోంది. ఇక, రెండో అభ్యర్థిగా పలువురు సీనియర్ నేతల పేర్లు ప్రచారంలో ఉన్నప్పటికీ, అధిష్ఠానం మాత్రం సీఎం రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు, ఆయన సలహాదారుగా ఉన్న వేం నరేందర్ రెడ్డి వైపు మొగ్గు చూపింది. ప్రస్తుతం సిట్టింగ్ సభ్యులుగా ఉన్న అభిషేక్ మను సింఘ్వీ, కేఆర్ సురేశ్ రెడ్డిల పదవీకాలం ఏప్రిల్ 9తో ముగియనుండటంతో ఈ ఎన్నికలు అనివార్యమయ్యాయి. 2024లో కాంగ్రెస్‌లో చేరిన కె. కేశవరావు రాజీనామాతో ఖాళీ అయిన స్థానానికి సింఘ్వీ ఎన్నికైన విషయం తెలిసిందే. ఇక, కేఆర్ సురేశ్ రెడ్డి ప్రస్తుతం బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేతగా ఉన్నారు.

ఈ నెల 16న రాజ్యసభ ఎన్నికల పోలింగ్ జరగనుండగా, నామినేషన్ల దాఖలుకు ఇవాళే చివరి రోజు. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తి చూపకపోవడంతో కాంగ్రెస్ అభ్యర్థులు ఇద్దరూ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. 119 మంది సభ్యులున్న తెలంగాణ అసెంబ్లీలో రెండు స్థానాలను గెలుచుకోవడానికి అవసరమైన సంఖ్యాబలం అధికార కాంగ్రెస్ పార్టీకి ఉంది. కాంగ్రెస్‌కు 66 మంది ఎమ్మెల్యేలు ఉండగా, మిత్రపక్షం సీపీఐకి ఒక సభ్యుడు ఉన్నారు. కాంగ్రెస్‌కు మిత్రపక్షంగా భావించే ఎంఐఎంకు ఏడుగురు ఎమ్మెల్యేలు ఉన్నారు. మరోవైపు బీఆర్ఎస్‌కు అధికారికంగా 37 మంది సభ్యులు ఉన్నప్పటికీ, వారిలో దాదాపు 10 మంది 2024లోనే కాంగ్రెస్‌కు మద్దతు పలికారు. బీజేపీకి 8 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఈ సంఖ్యాబలం దృష్ట్యా కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు లాంఛనప్రాయమేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# గోదావరి పుష్కరాల కోసం తెలంగాణ కేబినెట్ సబ్ కమిటీ

**(మొదటి పేజీ తరువాయి)**

, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పి.సుదర్శన్ రెడ్డిలను నియమించారు. దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి ఈ కమిటీకి కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. అవసరాన్ని బట్టి గోదావరి తీర ప్రాంతాల ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ప్రత్యేక ఆహ్వానితులుగా సమావేశాలకు పిలవనున్నారు. త్వరలోనే కమిటీ సమావేశమై సిఫార్సులను అందజేయనుంది. 2027 జూలై 23న గోదావరి పుష్కరాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈసారి వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కేంద్రం నుంచి ప్రత్యేక ప్యాకేజీ కోరాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో సుమారు 560 కిలోమీటర్ల మేర గోదావరి ప్రవహిస్తుండటంతో దాదాపు 74 ఘాట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు ఉన్నాయి. ముఖ్యంగా బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలం ఆలయాల వద్ద రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉండటంతో అక్కడ ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం సూచించారు.

పుష్కరాల ఏర్పాట్లు తాత్కాలికంగా కాకుండా, శాశ్వత ప్రాతిపదికన ఉండాలని సీఎం స్పష్టం చేశారు. ఆలయాల అభివృద్ధి, పర్మనెంట్ పుష్కర ఘాట్లు, రోడ్లు, వసతి సముదాయాలు నిర్మించాలని ఆదేశించారు. రోజుకు రెండు లక్షల మంది భక్తులు వచ్చినా ఇబ్బంది లేకుండా ట్రాఫిక్, పార్కింగ్, మంచినీటి సౌకర్యాలు కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# మూసీ పేరుతో కాంగ్రెస్ దోపిడీ

**(మొదటి పేజీ తరువాయి)**

. బీఆర్ఎస్ పాలనలో వికాసం, కాంగ్రెస్ పాలనలో విధ్వంసం కొనసాగుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క ఇటుకను పేర్చనోడికి కూల్చే హక్కులేదని మండిపడ్డారు. నాగోల్ మూసీ పరీవాహక ప్రాంతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సుందరీకరణ పనులను గురువారం బీఆర్ఎస్ నేతలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నాడు మూసీలోని మురుగు నీరుని శుద్ధి చేయాలని బీఆర్ఎస్ ముందుకెళ్లింది. దేశంలోనే అతిపెద్దది అయిన నాగోల్ ఎస్టీపీని రూ. 4వేలకోట్లతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాం. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇండ్లు కూల్చకుండా, భూములు కోల్పోకుండా మూసీని అభివృద్ధి చేశామన్నారు. 2023 డిసెంబర్ వరకు 85 శాతం ఎస్టీపీ నిర్మాణం పూర్తయింది. 15 బ్రిడ్జీలు కేసీఆర్ ప్రభుత్వం మంజూరు చేసింది. మిగతా పెండింగ్ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. బంగారుపల్లెంలో పెట్టి కేసీఆర్ తెలంగాణను అప్పగించారు. కాంగ్రెస్ స్వార్థం కోసం రూ. 16 వేల కోట్ల అయ్యే ప్రాజెక్ట్ వ్యయం పది రెట్లు పెంచి 1.50లక్షల కోట్ల భారీ స్కాంకు తెరతీశారని



ఆరోపించారు. హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకం సృష్టిస్తున్నది. రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి ఇల్లు ఎఫ్‌టీఎల్ జోన్‌లో ఉంది అది కూలగొట్టే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. ప్రజలను రోడ్డున పడేసి ఏం సాధిస్తారన్నారు. సీఎం రేవంత్, మంత్రులు ఇలా అందరి ఇళ్లు బఫర్ జోన్‌లో ఉన్నాయి. మహబూబ్‌నగర్‌లో దివ్యాంగులు ఇళ్లు కూల్చారు. ఖమ్మంలో పేదల గుడిసెలను బుల్డోజర్లతో నేలమట్టం చేశారు. ఇవన్నీ రాహుల్ గాంధీకి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. మూసీ పరివాహక ప్రాంత ప్రజలను బయపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. రేవంత్‌కు రూ.16 వేల కోట్లతో మూసీని సుందరీకరించడం చేతకాకపోతే మేము చేసి చూపిస్తామని సవాల్ విసిరారు. రాష్ట్రంలో హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు హద్దే లేదని కేటీఆర్ విమర్శించారు. పేదల ఇళ్లు కూల్చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.1.50 లక్షల కోట్లతో మూసీ సుందరీకరణ పనులు చేస్తామని సీఎం రేవంత్ చెబుతున్నారు. రూ.16వేల కోట్లతోనే ఆ పనులను చేయొచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు గెలిపించింది హామీల అమలు కోసమేనని గుర్తు చేశారు. రెండున్నరేళ్లలో ఒక్క ఇల్లు నిర్మించినట్లు చూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకొంటా. మూసీ సుందరీకరణ పనుల బాధ్యత మాకు అప్పగిస్తే రూ.16వేల కోట్లకే చేసి చూపిస్తాం. ఒక్క ఇల్లు కూడా కూల్చకుండా అభివృద్ధి చేస్తాం అని కేటీఆర్ అన్నారు. కెటిఆర్ వెంట మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎల్‌బి నగర్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ సురభి వాణీదేవి తదితరులు ఉన్నారు.

# కుటుంబ నియంత్రణ నుంచి జనాభా పెరుగదల లక్ష్యం

**(మొదటి పేజీ తరువాయి)**

వాటిల్లే అవకాశం ఉందని చెప్పారు. ఏపీ శాసనసభలో పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. ఏపీకి అత్యంత కీలకమైన పాలసీని శాసనసభలో ప్రకటించారు. ఇప్పటి వరకు ఫ్యామిలీ ప్లానింగ్‌కు ప్రాధాన్యం ఇచ్చామని.. ఇకపై పాపులేషన్ కేర్ వైపు దృష్టి సారించాల్సి ఉందన్నారు. ప్రస్తుతం డ్రాఫ్ట్ పాలసీని శాసనసభలో ప్రవేశపెట్టి ప్రజల ముందు ఉంచుతున్నామని వివరించారు. దీనిపై నెలరోజుల పాటు విస్తృత చర్చ జరగాలని కోరుతున్నామని సీఎం తెలిపారు. 2023 లెక్కల ప్రకారం రాష్ట్రంలో ఏటా 6.70 లక్షల జననాలు నమోదవుతున్నాయని తెలిపారు. ఇలాగే కొనసాగితే 2047 నాటికి జనాభాలో 23 శాతం మంది వృద్ధులు ఉంటారని అన్నారు. మహిళల లేబర్ ఫోర్సు పార్టిసిపేషన్ రేట్ ప్రస్తుతం 31 శాతంగానే ఉంటుందని.. ఇది 59 శాతానికి చేరితే రాష్ట్ర జీఎస్‌డీపీ 15 శాతం పెరుగుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. పాపులేషన్ మేనేజ్‌మెంట్ కోసం ఐదు అంచెల లైఫ్ సైకిల్ విధానాన్ని అమలు చేయాల్సి ఉందన్నారు. మాతృత్వం, శక్తి, క్షేమం, నైపుణ్యం, సంజీవని లాంటివి ఐదు పిల్లర్లుగా పనిచేస్తాయన్నారు. మహిళల గర్భధారణ నుంచి వృద్ధాప్యం వరకు ప్రతి దశలో ప్రభుత్వం సహకారం అందిస్తోందన్నారు. పిల్లలు లేక ఫెర్టిలిటీ సమస్యలతో బాధపడేవారిని ప్రభుత్వం ఆదుకుంటుందని.. మాతృత్వ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేసి, సబ్సిడీపై పీపీపీ మోడల్‌లో ఐవీఎఫ్(ఎ÷ఎఈ) సేవలు అందించాలని యోచిస్తున్నామని అన్నారు. సిజేరియన్ ఆపరేషన్లను తగ్గించడం ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. ప్రస్తుతం 8.8 శాతంగా ఉన్న టీనేజి గర్భధారణలను 3 శాతం కంటే తక్కువకు తగ్గించే చర్యలు చేపడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. 10 మంది చిన్నారులు ఉన్న చోట చైల్డ్ కేర్ సెంటర్లు, పింక్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని ఆలోచిస్తున్నట్లు సీఎం తెలిపారు. మహిళల రక్షణ కోసం షీ క్యాబ్స్ అందుబాటులోకి తీసుకురావాలని యోచిస్తున్నామన్నారు. విశాఖపట్నంలో రూ.172 కోట్లతో వర్కింగ్ ఉమెన్ హాస్టల్ నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. మహిళా ఉద్యోగులు ఎక్కువగా పనిచేసే ప్రాంతాల్లో కొత్త వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. మూడో సంతానం, ఆపై జననాలకు తల్లులకు 12 నెలల పేరెంటల్ లీవ్, తండ్రులకు 2 నెలల పెటర్నల్ లీవ్ ఇవ్వాలని ఆలోచిస్తున్నామని అన్నారు. త్వరలో 'తల్లిదండ్రుల సమాన బాధ్యత' పేరుతో కుటుంబ బాధ్యతలు పంచుకోవడంపై అవగాహన క్యాంపెయిన్ నిర్వహిస్తామని సీఎం తెలిపారు. 2047 నాటికి ఏపీలో వృద్ధుల జనాభా 23 శాతం ఉంటుందని అంచనా వేస్తూ, ప్రతి జిల్లాలో వృద్ధుల సంరక్షణకు ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు సీఎం. 175 సీహెచ్‌సీలలో రెండు వారాలకు ఒకసారి ప్రత్యేక క్లినిక్ నిర్వహిస్తామని తెలిపారు.

# దివంగత ప్రొఫెసర్ ఎస్. లక్ష్మణమూర్తి బోధనా, సాహిత్య సేవలపై ఒక రోజు జాతీయ సదస్సు..







**హన్మకొండ : మార్చి 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** హన్మకొండలోని కాకతీయ ప్రభుత్వ కళాశాల ఇంగ్లీష్ విభాగం, సహృదయ సాహిత్య సాంస్కృతిక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో దివంగత ప్రొఫెసర్ ఎస్. లక్ష్మణమూర్తి బోధనా మరియు సాహిత్య సేవలపై నిర్వహించిన ఒక రోజు జాతీయ సదస్సు అత్యంత విజయవంతమైంది. తెలంగాణాలో అత్యంత గౌరవనీయులైన విద్యావేత్త మరియు సాహిత్యవేత్తలలో ఒకరైన ప్రొఫెసర్ లక్ష్మణమూర్తి జీవితానికి, ఆయన చేసిన కృషికి ఈ వేడుక తగిన నివాళిగా నిలిచింది. మార్చి 5, 2026న కళాశాల సెమినార్ హాల్‌లో ఉదయం 9:30 నుండి సాయంత్రం 5:30 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమంలో ప్రాంతం నలుమూలల నుండి విద్వాంసులు, విద్యార్థులు మరియు ప్రముఖులు పాల్గొన్నారు. కార్యక్రమ అధ్యక్షులు, కాకతీయ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. శ్రీనివాస్ స్వాగతోపన్యాసంతో సదస్సు ప్రారంభమైంది. కో-చైర్మన్ డాక్టర్ ఎ. శ్రీనాథ్ మాట్లాడుతూ.. విద్య, సాహిత్య రంగాల్లో ప్రొఫెసర్ లక్ష్మణమూర్తి చేసిన కృషిని గుర్తించాల్సిన ఆవశ్యకతను వివరించారు. కన్వీనర్ డాక్టర్ పి. దినకర్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా సమన్వయం చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రొఫెసర్ మూర్తి గారు సాహిత్య విద్య అనువాద రంగాల్లో చేసిన విశేష కృషిని సబికులకు గుర్తు చేశారు. కళాశాల ఇంగ్లీష్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఇ. రామ్ భాస్కర్ రాజు రూపొందించిన 'ప్రశంసా పత్రాన్ని' (జట్ఫ్ఆశీఅ) ప్రొఫెసర్ లక్ష్మణమూర్తి కుటుంబ సభ్యులకు అందజేశారు. రోజంతా జరిగిన వివిధ సెషన్లలో ప్రముఖ వక్తలు ప్రొఫెసర్ లక్ష్మణమూర్తి వారసత్వంపై తమ ఆలోచనలను పంచుకున్నారు: జి. గిరిజా మనోహర బాబు: అకడమిక్ మరియు సాహిత్య వర్గాలను తీర్చిదిద్దడంలో ఆయన పాత్రను కొనియాడారు. అంపశయ్య నవీన్: ఆధునిక విద్యను ప్రభావితం చేసిన ఆయన బోధనా పద్ధతులపై మాట్లాడారు. రాజగోపాల చారి: ప్రొఫెసర్ మూర్తి సాహిత్య సేవల శాశ్వత ప్రభావాన్ని గుర్తుచేసుకున్నారు. కె. దామోదర్ రావు: తెలుగు సాహిత్యాన్ని, సంప్రదాయాలను ప్రోత్సహించడంలో ఆయన చేసిన అలుపెరగని కృషిని చర్చించారు. ఆర్. మేఘనా రావు: ఆయన మార్గదర్శకత్వంలోని వ్యక్తిగత అనుభవాలను పంచుకున్నారు. కుందవజ్జల కృష్ణమూర్తి: తన విద్యా ప్రయాణంలో ప్రొఫెసర్ మూర్తి అందించిన సహకారాన్ని స్మరించుకున్నారు. మల్హల్ రావు: బోధనలో ఆయన ప్రవేశపెట్టిన వినూత్న పద్ధతులను ప్రశంసించారు. బైరెడ్డి కృష్ణారెడ్డి: యువతలో సాహిత్య పట్ల ఆసక్తిని పెంచడంలో ఆయన పాత్రను వివరించారు. ఐ.వి. రమణారావు: సవాళ్లను ఎదుర్కోవడంలో ఆయన చూపే స్థైర్యాన్ని గుర్తుచేశారు. టి. రామ్మోహన్ రావు: విద్యా వ్యవస్థపై ఆయన చూపిన గాఢమైన ప్రభావాన్ని వివరించారు. అనంతం: ప్రొఫెసర్ మూర్తి సాహిత్య రచనల్లోని లోతును విశ్లేషించారు. కేశవరావు: సాహిత్యం మరియు బోధన పట్ల ఆయనకున్న తాత్విక దృక్పథాన్ని వివరించారు. అంజనీ దేవి: విద్య మరియు సాహిత్యంపై ఆయనకు గల అచంచలమైన మక్కువను కొనియాడుతూ ప్రసంగాలను ముగించారు. ప్రొఫెసర్ లక్ష్మణమూర్తి కేవలం సాహిత్య రంగాన్నే కాకుండా, విద్యా బోధనా పద్ధతులలో కూడా విప్లవాత్మక మార్పులు తెచ్చారని ఆర్తి పరంకుశం మరియు రాజేశ్వరి శాస్త్రిలు అభిప్రాయపడ్డారు. విమర్శనాత్మక ఆలోచనను, సృజనాత్మకతను ప్రోత్సహించే ఆయన శైలిని తుమ్మూరు లక్ష్మణరావు గుర్తు చేశారు. సాహిత్యంలో సంప్రదాయానికి, ఆధునికతకు మధ్య వారధిగా నిలవడం ఆయన గొప్పతనమని ప్రొఫెసర్ మల్లం నవీన్ కొనియాడారు. చివరగా, సదస్సులో పాల్గొన్న వారు ప్రొఫెసర్ మూర్తితో తమకున్న అనుబంధాన్ని, జ్ఞాపకాలను పంచుకోవడంతో కార్యక్రమం అత్యంత హృద్యంగా ముగిసింది. కార్యక్రమంలో కళాశాల ఆంగ్ల అధ్యాపకులు డాక్టర్ ప్రవీణ్ డాక్టర్ శ్రీనివాస్ శ్రీకాంత్ జయకర్ డాక్టర్ రాజేష్ కిరణ్మయి మొదలగు వారు పాల్గొన్నారు.

# ఎమ్మార్వో నిర్లక్ష్యం... ఏటూరునాగారంలో నదిని తవ్వేస్తున్న ఇసుక మాఫియా!


### జెసిబి యంత్రాలతో విచ్చలవిడిగా ఇసుక తవ్వకం ట్రాక్టర్లతో తరలింపు, అధికారులపై స్థానికుల ఆగ్రహం

**ఏటూరునాగారం, మార్చి 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలో అక్రమ ఇసుక తవ్వకాలు రోజురోజుకూ పెరిగిపోతూ భయంకర రూపం దాల్చుతున్నాయి. ఎమ్మార్వో కార్యాలయ అధికారుల నిర్లక్ష్యం కారణంగా నది పరివాహక ప్రాంతాల్లో జెసిబి యంత్రాల సహాయంతో భారీగా ఇసుక తవ్వి ట్రాక్టర్ల ద్వారా విచ్చలవిడిగా తరలిస్తున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. మండలంలోని నది తీర ప్రాంతాల్లో



ఉదయం నుంచే వరుసగా ట్రాక్టర్లు నిలబడి ఉండగా, జెసిబి యంత్రాలతో ఇసుకను లోడ్ చేసి తరలిస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. అధికారుల అనుమతి లేకుండానే ఈ తవ్వకాలు జరుగుతున్నాయని స్థానికులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. స్థానికుల సమాచారం ప్రకారం ప్రతిరోజూ డజన్ల కొద్దీ ట్రాక్టర్లలో ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని తెలిపారు. దీనివల్ల ప్రభుత్వానికి భారీగా ఆదాయ నష్టం కలుగుతుండటంతో పాటు నది పర్యావరణానికి కూడా తీవ్ర ముప్పు వాటిల్లుతోంది. ఇసుక మాఫియా బహిరంగంగానే జెసిబి యంత్రాలతో తవ్వకాలు కొనసాగిస్తున్నప్పటికీ, ఎమ్మార్వో కార్యాలయం నుంచి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం స్థానికుల్లో తీవ్ర అసంతృప్తి రేకెత్తిస్తోంది. అధికారులు కళ్లముందే అక్రమ తవ్వకాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలా కొనసాగితే నది ప్రవాహం దెబ్బతినే ప్రమాదం ఉందని, భూగర్భ జలాలపై కూడా ప్రతికూల ప్రభావం పడుతుందని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు. వెంటనే జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ ఇసుక తవ్వకాలను అరికట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటారాడ లేక ఇసుక మాఫియాకు మద్దతుగా మౌనం కొనసాగిస్తారా అన్నది చూడాలి.

# ఆన్లైన్లోనే పౌర సేవల దరఖాస్తుల విచారణ : ఆర్డీవో ఎన్. వెంకటేష్



### జిపిఓలకు మీసేవ మొబైల్ యాప్ పై శిక్షణ : ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్

### ఇక పూర్తిగా కాగిత రహితం

### దశలవారీగా కులం, నివాసం వంటి ఇతర ధ్రువపత్రాలు సులువుగా జారీ చేసే విధానం

**ములుగు జిల్లా,మార్చి 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో పౌర సేవలను పారదర్శకంగా వేగవంతంగా అందించేందుకు ప్రభుత్వం నూతన విధానాన్ని అమల్లోకి తీసుకువచ్చింది. గ్రామ పాలనాధికారులు వినియోగించుకునే విధంగా ప్రత్యేక మొబైల్ అనువర్తనాలను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇకపై పౌర సేవల దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, రెవెన్యూ సిబ్బంది నివేదికల సమర్పణ తదితర ప్రక్రియ మొత్తం ఆన్లైన్ విధానంలోనే కొనసాగనుంది. కాగిత రహిత విధానం అమలులోకి రావడంతో సమయానికి




సేవలు అందడం, పారదర్శకత పెరగడం జరుగుతుందని ఆర్డిఓ ఎన్ . వెంకటేష్ తెలిపారు. ప్రస్తుతం ఆదాయం ధ్రువీకరణ పత్రం సేవలను అందుబాటులోకి తీసుకువచ్చారు. దశలవారీగా కులం, నివాసం వంటి ఇతర ధ్రువపత్రాలు సేవలను అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ములుగు జిల్లాలో ఈ మొబైల్ యాప్ వినియోగం పైన కలెక్టరేట్ కార్యాలయంలో ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ శిక్షణ ఇచ్చారు. మీసేవ ద్వారా అప్లై చేస్తే దరఖాస్తు తొలుత గ్రామ రెవెన్యూ పాలనాధికారి(జీపీవో)కి లాగిన్‌లోకి వస్తుంది. ఆయన విచారణ తర్వాత మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్(ఎంఆర్ఐ)కి, తదనంతరం ఆర్ఐ నేరుగా డిప్యూటీ తహసీల్దార్(డీటీ) లాగిన్‌కి చేరవేరుస్తారు. ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు జిల్లా, రాష్ట్రస్థాయిలో పర్యవేక్షణ చేస్తుంటారు. . ఇప్పటికే చాలా చోట్ల ఆదాయ పత్రాన్ని ఆన్‌లైన్‌లో ధ్రువీకరించే ప్రక్రియ మొదలైందని ములుగు ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, అన్ని మండలాల జిపిఓ లు & మీసేవ జిల్లా మేనేజర్ విజయ్ మరియు పాల్గొన్నారు.



# ముదిరాజ్ సంఘానికి చెందిన యాట నాగమణి మృతిపై మాజీ కౌన్సిలర్ పరామర్శ



**పరకాల, మార్చి 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల పట్టణంలోని 17వ వార్డుకు చెందిన ముదిరాజ్ కులానికి చెందిన యాట నాగమణి ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులైనారు. ఆమె మృతిచెందిన విషయం తెలుసుకున్న మాజీ కౌన్సిలర్ శనిగరం రజిని నవీన్ 17వ వార్డులోని మల్లారెడ్డిపల్లిలో ఉన్న ఆమె నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా నాగమణి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించినారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఆర్థికంగా, సామాజికంగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. నాగమణి సామాన్య కుటుంబానికి చెందినప్పటికీ వార్డులో అందరితో ఆప్యాయంగా మెలిగి మంచి పేరు సంపాదించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కుంకుమేశ్వర ఆలయ చైర్మన్ చందుపట్ల నరసింహారెడ్డి, వార్డు అధ్యక్షులు చెట్ల వెంకటేశ్వర్లు, మోటం భద్రయ్య, అడ్వకేట్ సృజన్, ఎమ్‌డీ అల్తాఫ్, చెట్టి ఏసుదాసు, ఎమ్‌డీ సాహిని, ఎమ్‌డీ జరీనా తదితరులు పాల్గొని కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

# మైనార్టీ గురుకుల విద్యార్థులకు ఇఫ్తార్ విందు








**హన్మకొండ : మార్చి 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** పవిత్రమైన రంజాన్ మాసంలో ఉపవాస దీక్ష చేస్తున్న వరంగల్ లోని మైనారిటీ విద్యార్థులకు అజీమ్ అఫ్సాన దంపతులు,మరియు మహమ్మద్ అఖిల్ ఆధ్వర్యంలో 280 మంది విద్యార్థులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతి, సహనం, సేవాగుణం, ఆధ్యాత్మిక చింతనతో కూడినదే ఈ రంజాన్ మాసం. సమాజంలో సామరస్యం పెంపొందించడమే ఇఫ్తార్ విందుల లక్ష్యం అన్నారు.

# టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచందర్ నాయక్ దంపతులు






**హైదరాబాద్, ప్రతినిధి మార్చి 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచందర్ నాయక్ మరియు డాక్టర్ ప్రమీల మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలు మరియు పార్టీ బలోపేతంపై చర్చించినట్లు సమాచారం. డాక్టర్ రాంచందర్ నాయక్ మాట్లాడుతూ, పార్టీ నాయకత్వం సూచించిన విధంగా ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను మరింత వేగవంతం చేయడానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రజలకు చేరువగా ఉండేలా ప్రజాప్రతినిధులు పనిచేయాలని సూచించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరూ సమన్వయంతో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు.

# ప్రతి విద్యార్థికి శాస్త్రీయ పరిజ్ఞానం అవసరం

**ఏపీ: అన్నమయ్య జిల్లా: పుంగనూరు: (మార్చి 5 పి సి డబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** ప్రతి విద్యార్థికి శాస్త్రీయ పరిజ్ఞానం అవసరమని ఎంఈఓ లు కేశవరెడ్డి, తిరుమలమ్మలు తెలిపారు. చౌడేపల్లి మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల నందు సైన్స్ యూజెస్ ఇన్ డైలీ లైఫ్ అనే అంశంపై ఫ్యాన్సీ డ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించమన్నారు. మండల స్థాయిలో జరిగిన ఈ పోటీల్లో కోటూరు ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన ఐదవ తరగతి విద్యార్థి గురు కార్తీక్, ఏడవ తరగతి విద్యార్థి మహమ్మద్ యాసిన్, చారాల పాఠశాల నుంచి మధుప్రియ, ఎం కీర్తి, పుదిపట్ల పాఠశాల నుంచి చందన, ముని సాయి ప్రశాంత్లు గెలుపొందారని తెలిపారు. ఉపాధ్యాయుల సెమినార్లో నారాయణప్ప గెలుపొందారు. ఈనెల 6న వీరు ఉమ్మడి చిత్తూరు జిల్లా స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొంటారని ఎంఈవోలు పేర్కొన్నారు. ఉపాధ్యాయులు బాబు రమేష్, రమణ, సుబ్రహ్మణ్యం, ఆనంద్, తేజస్విని, అరుంధతి, పూర్ణిమ ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ వసంత పాల్గొన్నారు






# ఏసీ గదుల్లో అధికారులు.. అనాథల్లా పేదలు.

**27 ఎకరాలు కాపాడామంటున్న కలెక్టర్..**

**కబ్జాదారులకు కట్టబెట్టింది ఎంత?**

**రియల్ ఎస్టేట్ మాఫియా కోసమే పేదల ఇళ్ల కూల్చివేత.**

**ప్రభుత్వం ప్రకటించిన 15 రోజుల గడువు అంతా పొలిటికల్ డ్రామాయే.**

**ఏ చేతులతో గెంటేశారో.. అదే జాగలో పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలి.**

**ఖమ్మంలో మీడియాతో బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు, జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు**



**ఖమ్మం, ప్రతినిధి మార్చి 05 (పిసిడబ్ల్యూ న్యూస్):** నిరుపేదలను దయాదాక్షిణ్యం లేకుండా బయటకు గెంటివేసి, కనీస ప్రాథమిక వసతులు లేని అంబేద్కర్ భవన్‌లో అనాథల్లా వదిలేశారని బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు, నాయకులు ఏసీ గదుల్లో ప్రశాంతంగా కూర్చుంటే, నిరాశ్రయులైన పేదల ఉసురు తగులుతుందని వారు హెచ్చరించారు. గురువారం ఖమ్మం నగరంలోని అంబేద్కర్ భవన్‌లో బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు సంయుక్తంగా ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను, బడా బాబులకు కొమ్ముకాస్తున్న అధికారుల ద్వంద్వ వైఖరిని వారు తీవ్రంగా ఎండగట్టారు. **రియల్ ఎస్టేట్ మాఫియా కోసమే కూల్చివేతలు** పదేళ్లుగా అక్కడ నివసిస్తున్న పేదలను చూసీ చూడనట్లు వదిలేసిన యంత్రాంగం, ఉన్నపళంగా వందలాది మంది పోలీసులతో, జేసీబీలతో అర్ధరాత్రి దాడులకు తెగబడటం వెనుక భారీ రియల్ ఎస్టేట్ మాఫియా హస్తం ఉందని బీజేపీ నేతలు ఆరోపించారు. కొత్త కలెక్టరేట్ సమీపంలో ఉండటం వల్లే ఆ భూమి విలువ వందల కోట్లకు చేరిందని, ఆ కుబేరుల కోసమే పేదల ఇళ్లపైకి బుల్డోజర్లు పంపారని విమర్శించారు. బడా బాబుల ఫామ్ హౌస్‌లు, అక్రమ భవనాలకు ముందుగా నోటీసులు ఇచ్చి వారు కోర్టు స్టేలు తెచ్చుకునేదాకా వేచి చూసే అధికారులు, పేదల గుడిసెల విషయంలో మాత్రం కనీస సమయం ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఇది కాంగ్రెస్ చెబుతున్న 'ఇందిరమ్మ రాజ్యమా' లేక పేదల పొట్టకొట్టే 'బుల్డోజర్ రాజ్యమా' అని నిలదీశారు. **భూదాన భూముల లెక్కలేవి కలెక్టర్ గారూ?** అనంతరం భూదాన భూముల లెక్కలపై అధికారుల తీరును బీజేపీ నేతలు తూర్పారబట్టారు. 1957 కాసరా పహాణీ ప్రకారం 57 ఎకరాలు ఉన్న సువిశాలమైన భూదాన భూమి ఇప్పుడు కేవలం 27 ఎకరాలకు ఎలా తగ్గిపోయిందని ప్రశ్నించారు. గతం నుంచి నేటి వరకు కొందరు పాలకులకు ఈ భూములను ధారాదత్తం చేశారని మండిపడ్డారు. సుమారు 250 కోట్ల విలువైన భూమిని కాపాడామని చెబుతున్న జిల్లా కలెక్టర్, చివరకు 27 ఎకరాలు మాత్రమే మిగిలిందని చెప్పడం వెనుక ఉన్న మతలబు ఏమిటో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ పూర్తిగా కాంగ్రెస్ నేతల కనుసన్నల్లో పనిచేస్తూ ప్రజా సమస్యలను గాలికి వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మం నగర పరిధిలోని 8వ డివిజన్‌లో పట్టణ ప్రకృతి వనాలను బడా బాబులు ఆక్రమించుకొని దర్జాగా భవనాలు నిర్మిస్తుంటే అధికారులు చోద్యం చూస్తున్నారని విమర్శించారు. **ప్రభుత్వం ఆడుతున్నది పొలిటికల్ డ్రామా** బాధితుల ఆగ్రహాన్ని, ప్రతిపక్షాల ఒత్తిడిని దారి మళ్లించేందుకే ప్రభుత్వం పొలిటికల్ మైండ్ గేమ్ ఆడుతోందని నేతలు విమర్శించారు. మార్చి 15 నాటికి స్థలాలు, ఐదు లక్షల రూపాయలు ఇస్తామంటూ ప్రభుత్వం చెబుతున్న మాటలు కేవలం 'డెడ్ లైన్ డ్రామా' అని కొట్టిపారేశారు. అప్పులు చేసి ఇళ్లు నిర్మించుకున్న పేదల ఆర్థిక నష్టాన్ని ఎవరు భర్తీ చేస్తారని నిలదీశారు. పేదల నుంచి ముప్పై వేల నుంచి ఎనిమిది లక్షల రూపాయల వరకు వసూలు చేసిన దళారుల వెనుక ఉన్న అధికార పార్టీ పెద్దలను బహిర్గతం చేసి, వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయాలని కోరారు. అలాగే అక్రమ కట్టడాలైతే అప్పట్లో కరెంటు, నల్లా కనెక్షన్లు ఇచ్చిన అధికారులపై సస్పెన్షన్ వేటు ఎందుకు వేయలేదని లాజికల్ గా ప్రశ్నించారు. ఇంటెలిజెన్స్, రెవెన్యూ విభాగాలు పూర్తిగా వైఫల్యం చెందాయా లేక పాలకుల కనుసన్నల్లోనే ఈ దందా నడిచిందా అని అనుమానాలు వ్యక్తం చేశారు. **అదే జాగలో పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలి** ఈ మొత్తం వ్యవహారం వెనుక ఉన్న భూకబ్జాదారుల పాత్రపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించే దమ్ము ప్రభుత్వానికి ఉందా అని సవాల్ విసిరారు. అభాగ్యులైన పేదల ఇళ్లను కూల్చిన ఈ దారుణ ఘటనపై కాంగ్రెస్ ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని, సీఎం రేవంత్ రెడ్డి, సంబంధిత మంత్రులు బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఏ చేతులతో అయితే అమాయక ప్రజలను నిర్దాక్షిణ్యంగా బయటికి గెంటివేశారో.. మరల అదే భూదాన ప్రాంతంలో నిరుపేదలందరికీ వంద గజాల చొప్పున స్థలాలు ఏర్పాటుచేసి పక్కా భవనాలు నిర్మించి ఇవ్వాలని స్పష్టం చేశారు. అర్హులైన పేదలందరికీ ఇళ్లు ఇచ్చే వరకు, నిధుల కేటాయింపుపై స్పష్టమైన జీవో వచ్చే వరకు బీజేపీ ఈ ఉద్యమాన్ని ఉధృతం చేస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో పార్టీ ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వర్లు, నాయకులు మందడపు సుబ్బారావు, రవిరాథోడ్, నకిరేకంటి వీరభద్రం, నెల్లూరి బెనర్జీ, శాసనాల సాయిరాం, మణికంఠ, వాకదాని రామకృష్ణ పాల్గొన్నారు.

# సీపీపై ఆరోపణలు చేసిన కౌశిక్ రెడ్డి సుద్దపూస కాదు

**కరీంనగర్ సిపీపై.. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అర్ధరహితం**

**మతి లేకుండా తుర్కోడని..ఆపై క్షమాపణ చెప్పి.. ఇప్పుడు విమర్శలా**

**2014 నుంచి 2023 వరకు పని చేసిన వాళ్లపై లేనిది ఇప్పుడు ఎందుకు రాద్ధాంతం..?**

**సీపీ ముస్లిం కాబట్టే బీఆర్ఎస్ పార్టీ టార్గెట్ చేసిందా..?**

**కౌశిక్ రెడ్డి లాంటి బ్లాక్ మెయిలర్ లను బీఆర్ఎస్ అరికట్టాలి**

**కరీంనగర్ సమాజం సీపీకి అండగా నిలబడుతుంది**

**ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్**

**కరీంనగర్ టౌన్ మార్చి 05(పిసి డబ్ల్యూ న్యూస్):** సమాజ హితం కోసం, కుల, మతాలకతీతంగా అహర్నిశలు పని చేస్తున్న కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌష్ ఆలంపై, హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అర్ధరహితమని, సిపి పై ఆరోపణలు చేస్తున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సుద్దపూస కాదని, అతడు ఒక బ్లాక్ మెయిలర్ అని ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, ఒక ప్రకటన లో గురువారం వ్యాఖ్యానించారు. వీణవంకలో సమ్మక్క సారక్క జాతర అంశంపై, ఇటీవలే జరిగిన ఘటనలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఎంతటి వారైనా, చట్టం ఎవరికి చుట్టం కాదని నిరూపించిన సమర్ధవంతమైన అధికారి గౌస్ ఆలంపై కక్షగట్టి, ముందుగా తురుకోడని కులం, జాతి పేరుతో దుర్భాషలాడి, అనంతరం క్షమాపణ చెప్పి ఇప్పుడు వ్యక్తిగతంగా పోలీస్ కమిషనర్ ముస్లిం వ్యక్తి కాబట్టి కౌశిక్ రెడ్డి, బిఆర్ఎస్ నేతలు కలిసి టార్గెట్ చేస్తున్నారని ఆరోపించారు. 2014లో బిఆర్ఎస్ అధికారంలో వచ్చినాటి నుంచి 2023 వరకు 9 ఏండ్ల పాలనలో ఎస్పీలు సిపిలు ఎందరో పనిచేసి, మారినప్పటికీ ఆనాడు ఎవరిపై విమర్శలు చేయని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు, ఇప్పుడు సిపి గౌస్ ఆలంపై లేనిపోని ఆరోపణలు పనిగట్టుకొని ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. గణేష్ నిమజ్జనోత్సవంతోపాటు ప్రతి పండుగలను ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించిన మంచి అధికారిగా సిపిని కరీంనగర్ ప్రజలు ప్రశంసిస్తుంటే, కేవలం కౌశిక్ రెడ్డి మాత్రం, తన అక్రమ దందాకు సహకరించడం లేదని, పనిగట్టుకుని అర్ధరహిత విమర్శలు చేస్తున్నాడని మండిపడ్డారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆపార్టీ నాయకులు అధికారాన్ని అడ్డుపెట్టుకొని, భూ ఆక్రమణలు చేసి, స్థానికులను భయభ్రాంతులకు గురిచేసి జైలుకు వెళ్లి వచ్చారని, ఒకఎమ్మెల్యే, మాజీ మంత్రి అనుచరులు దేశం విడిచి వెళ్లిన సంఘటనలను గుర్తు చేశారు. సీపీపై ఆరోపణలు చేయించినంత మాత్రన కౌశిక్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కడిగిన ముత్యంలా మారిపోరని



ఎద్దేవాచేశారు. కరీంనగర్ సమాజం కుల, మతాల కతీతంగా కరీంనగర్ సిపికి అండగా, మద్దతుగా నిలుస్తుందన్నారు. తక్షణమే బిఆర్ఎస్ పార్టీ పెద్దలు స్పందించి కౌశిక్ రెడ్డి లాంటి బ్లాక్ మెయిలర్లను అరికట్టాలని విజ్ఞప్తి చేశారు. రెండు పర్యాయాలు ముస్లింల ఓట్లతో బీఆర్ఎస్ పార్టీ గెలిచిందని గుర్తు చేశారు. గంగాజమున తహజీబ్ను కాపాడే పనిలో కేసీఆర్, కేటీఆర్ ఉంటే, ముస్లింలను కులం పేరుతో దూషిస్తూ, కౌశిక్ రెడ్డి పార్టీని బద్నాం చేస్తున్నాడని దుయ్యబట్టారు. కౌశిక్ రెడ్డి కరీంనగర్ వస్తే తగిన గుణపాఠం చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు కరీంనగర్ సీపీకి భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# హెచ్. పి. వి టీకా -ఆడబిడ్డల భవిష్యత్తుకు రక్షణ కవచం.



**గర్భాశయ క్యాన్సర్ నివారణ హెచ్. పి. వి టీకా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసు కోవాలి: జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



**ములుగు జిల్లా,మార్చి 05(పిసి డబ్ల్యూ న్యూస్):** హెచ్. పి. వి టీకా -ఆడబిడ్డల భవిష్యత్తుకు రక్షణ కవచమని, గర్భాశయ క్యాన్సర్ నివారణ హెచ్. పి. వి టీకా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసు కోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ పి.చంద్రశేఖర్, ఏరియా హాస్పిటల్ ఏటూరునాగారం సూపరిండెంట్ డాక్టర్ సురేష్ కుమార్ లతో, గర్భాశయ క్యాన్సర్ నివారణకు హ్యూమన్ పాపిలోమస్ వైరస్ వ్యాక్సిన్ నిర్వహణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, గర్భాశయ క్యాన్సర్ నివారణకు "హ్యూమన్ పాపిలోమా వైరస్ వాక్సిన్" ఒక మంచి అవకాశం అని, హెచ్. పి. వి టీకా -ఆడబిడ్డల భవిష్యత్తుకు రక్షణ కవచమని , ఈ టీకా గర్భాశయ క్యాన్సర్ ను దూరం చేయవచ్చునని తెలిపారు. గర్భాశయ క్యాన్సర్ నివారణ హెచ్పీవీ కార్యక్రమాన్ని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ములుగు నందు ఈ నెల 8వ తేదీ నుండి ప్రారంభిస్తున్నామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు మాట్లాడుతూ, 14 సంవత్సరాలు అనగా సంవత్సరాలు 1-2-2011 నుండి 28-2-2012 సంవత్సరాలలో పుట్టిన తేదీ బాలికలు అర్హులని, ములుగు జిల్లాలో 3127 బాలికలు ఉన్నారని, సింగిల్ డోస్ టికా అని, బాలికలు వ్యాక్సినేషన్ కేంద్రానికి వచ్చేటప్పుడు ఐడి ప్రూఫ్ నిమిత్తం ఆధార్ కార్డు గాని బర్త్ సర్టిఫికేట్ గాని స్కూల్ అపార్ ఐడి కార్డు గాని తీసుకొని రావాలని దీనితోపాటు బాలికల తల్లిదండ్రుల అనుమతి ఉండాలని అల్పాహారము చేసి రావాలని వివరించారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ వి చంద్రశేఖర్ , ఏరియా హాస్పిటల్ ఏటూర్ నాగారం సూపరిండెంట్ డాక్టర్ సురేష్ కుమార్ ఎం అండ్ హెచ్ ఎన్ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీకాంత్ రాయిని గూడెం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగ అనేష్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో కుల వ్యవస్థలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయాలి

**● ఏ వైఎస్ రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య**



**చిట్యాల మార్చి 5(పిసిడబ్ల్యూ న్యూస్):** దేశ రాష్ట్ర వ్యాప్తంగా దళితులపై మహిళలపై బీసీ కులస్తులపై దాడులు కులాల పేరుతో దూషిస్తూ అవమానించడం నిందితులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే దళిత ఎమ్మెల్యే పట్టు వస్త్రాలతో గుడిలోకి వస్తున్న ఎమ్మెల్యేను అగ్ర కులస్తులు అడ్డుకున్న వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని కుల నిర్మూలన కొరకు ప్రత్యేక చట్టం తీసుకు రావాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య అన్నారు. అలాగేనా గర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో చాకలి కులస్తులపై జరిగిన దాడి అనేక సంఘటనలు ఉన్నాయని పుల్ల మల్లయ్య ఉన్నారు

## మల్లంపల్లి గ్రామం- డిగ్రీ కళాశాల ఎకో క్లబ్ విద్యార్థుల ఎక్స్‌పోజర్ సందర్శన....





**మల్లంపల్లి మండల ప్రతినిధి మార్చి 05 (పిసిడబ్ల్యూ న్యూస్):** స్వచ్ఛ భారత్, IEC అవగాహన కార్యకలాపాలలో భాగంగా, తెలంగాణ ప్రభుత్వం, హైదరాబాద్‌లోని నేచునల్ గ్రీన్ క్రాప్ మద్దతుతో DRDA SBM విభాగం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులను క్షేత్ర సందర్శనకు నిర్వహించింది. ఘన వ్యర్థాల నిర్వహణ, వర్మీ కంపోస్ట్ తయారీ, ప్లాస్టిక్ వ్యర్థాలు, నర్సరీలు, గ్రామ పంచాయతీ పాత్రలు మరియు బాధ్యతలపై విద్యార్థులకు వివరణాత్మక అధ్యయన పర్యటన నిర్వహించి వాదీవీ కోఆర్డినేటర్లు, APD వెంకటనారాయణ గారు మరియు పంచాయతీ కార్యదర్శి పోలు రాజు విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు రూపొందించిన హ్యాండ్ ఆన్ అనుభవం,కంపోస్ట్ ప్రక్రియ మరియు గ్రామాన్ని చూపించినందుకు విద్యార్థులు అన్ని అధికారులకు కృతజ్ఞతలు తెలిపారుపాల్గొన్న అధికారులు: ఉప సర్పంచ్: సురేష్ గారు, APD వెంకట్నారాయణ, షర్పున్నిషా, SBM కోఆర్డినేటర్, కిషోర్ కుమార్, ప్లాంటేషన్ మేనేజర్, APO సునీత మల్లంపల్లి, డాక్టర్ కె. సరిత ఎకో క్లబ్ కన్వీనర్, డాక్టర్ సూర్య కిరణ్ నారియోన్ గ్రీన్ క్రాప్స్ ఫీల్డ్ కోఆర్డినేటర్లు, డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇనగలూరులో వ్యాధులపై అవగాహన కార్యక్రమం

**104 సేవలతో గ్రామస్తులకు ఆరోగ్య పరీక్షలు**

**తొండూరు మార్చి 05 (పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలోని ఇనగలూరు గ్రామంలో గురువారం 104 సేవల ఆధ్వర్యంలో ఎన్‌టీఆర్ వైద్య సేవల కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సుభాషిణి పాల్గొని గ్రామస్తులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా సాధారణ వ్యాధులతో పాటు రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్ వంటి వ్యాధులకు పరీక్షలు చేసి అవసరమైన మందులు అందజేశారు.గ్రామస్తులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు.డాక్టర్ సుభాషిణి మాట్లాడుతూ వేసవి కాలం ప్రారంభమవుతున్నందున వడదెబ్బ నుంచి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అలాగే నోటి క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్,గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వంటి వ్యాధుల నిర్ధారణ కోసం అవసరమైతే రిమ్స్ మెడికల్ కాలేజీ, కడపకు తరలించి పరీక్షలు చేయిస్తామని తెలిపారు.డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి మల్లయ్య, సమాజ ఆరోగ్య అధికారి శిరీష,ఆరోగ్య కార్యకర్త మధుర, 104 వాహన సిబ్బంది సూరి, రవి మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెవెన్యూ పరిధిలో పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేయాలి

## జనగణన,ఎస్.ఐ.ఆర్ కార్యక్రమ అమలు పై శ్రద్ధ పెట్టాలి

**• రెవెన్యూ శాఖ పై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి, మార్చి 05 2026 (పిసిడబ్ల్యూన్యూస్):** రెవెన్యూ పరిధిలో పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేసేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి. వేణు తో కలిసి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, షెడ్యూల్ ప్రకారం 99 రోజుల కార్యాచరణ రెవెన్యూ శాఖ లో అమలు చేయాలని అన్నారు. రెవెన్యూ శాఖలో ఎక్కడ కూడా పెండింగ్ దరఖాస్తులు లేకుండా చూడాలని అన్నారు. మార్చి 6 నుంచి వచ్చే దరఖాస్తులు మరో 15 రోజుల లోగా డిస్పోస్ కావాలని అన్నారు.డిజిటల్ పద్దతిలో జనగణన కార్యక్రమం ఉంటుందని, ఏప్రిల్, మే నెలలో హౌజ్ లిస్టింగ్ కార్యక్రమం నిబంధనల ప్రకారం పూర్తి చేసేందుకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఓటర్ జాబితా సంబంధించి ఎస్.ఐ.ఆర్ అమలు ఎన్నికల కమిషన్ తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిందని, దీనిని కట్టుదిట్టంగా అమలు చేసేందుకు అవసరమైన ప్రిపరేటరీ పనులు పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్ , కలెక్టరేట్ ఏవో బండి ప్రకాష్, తహసిల్దార్ లు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పౌరుడికి ఆధార్ అందేలా చర్యలు

**• ఆధార్ అప్ డేషన్ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, మార్చి- 05 2026 ( పిసి డబ్ల్యూన్యూస్):** ప్రతి పౌరుడికి ఆధార్ అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలితెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆధార్ అప్ డేట్ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు విద్యా సంస్థల్లో చదివి ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ఆధార్ కార్డు ఉండాలని, ఆధార్ కార్డు ఉన్న విద్యార్థులకు అవి అప్డేట్ అయి ఉండాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే రోజులో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో పర్యటించి ఆధార్ కార్డు ప్రతి విద్యార్థికి అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని ప్రతి పౌరుడు కి ఆధార్ కార్డు అందేలా చర్యలు తీసుకోవాలని, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఆధార్ లేకుండా ఎవరు ఉండటానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆధార్ కార్డు లేని వ్యక్తులను గుర్తించి వారికి నూతన ఆధార్ కార్డు జారీ చేయడంతో పాటు ఆధార్ కార్డు సవరణ, అప్ డేట్ కూడా ఎప్పటికప్పుడు జరిగేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

**ఓయూ బిజినెస్ మేనేజ్మెంట్ డీన్ ప్రొఫెసర్ డి.శ్రీరాములు**

**హైదరాబాద్ మార్చి 05(పి సి డబ్ల్యూ న్యూస్):** విద్యార్థులు పూర్తిగా అధ్యాపకులు, పాఠ్యపుస్తకాలపైన ఆధారపడకుండా సొంత పరిజ్ఞానంతో నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఉస్మానియా యూనివర్సిటీ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం డీన్ ప్రొఫెసర్ డి. శ్రీరాములు అన్నారు. నారాయణగూడలోని జాగృతి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో గురువారం 'బిజ్ స్పియర్ ఫెస్ట్-2026' పేరుతో నిర్వహించిన బిజినెస్ మీట్ ను ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు రూపొందించి ప్రదర్శనలో ఉంచి ఎగ్జిబిట్స్ ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా విద్యను అభ్యసించాలని అన్నారు. విద్యార్థులు సృజనాత్మకతను ఉపయోగించి కొత్త పద్దతులను కనుగొనాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. అనంతరం వివిధ పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. జాగృతి విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఓ.శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ డి. జోసఫిన్ రెడ్డి, కార్యదర్శి ఎ. శశికిరణ్ రెడ్డి, ఎన్.నీతారెడి, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తా..: ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**కన్నుల పండుగ కాప్రా ప్రెస్ క్లబ్ పదవీ ప్రమాణ స్వీకార మహోత్సవం**



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా , మార్చి 05, (పిడబ్ల్యూ న్యూస్) :**జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని భవాని నగర్ కమ్యూనిటీ హాల్లో కాప్రా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం పదవీ ప్రమాణ స్వీకారానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులకు నిరంతరం అందుబాటులో ఉంటానని, సమస్యలను తన దృష్టికి తీసుకు వస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టులు నిజాలను నిర్భయంగా రాయాలని సూచించారు. ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే, బిజెపి నాయకులు బేతి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ జర్నలిస్టులతో ఉద్యమ కాలం నుంచి మంచి సంబంధాలు ఉన్నాయని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించే జర్నలిస్టులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. చర్లపల్లి మాజీ కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి మాట్లాడుతూ జర్నలిస్టులు నిష్పక్షపాతంగా వార్తలు రాయాలని సూచించారు. జర్నలిస్టులకు కష్టసుఖాల్లో అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కాప్రా మాజీ కార్పొరేటర్ స్వర్ణరాజు శివమణి మాట్లాడుతూ జర్నలిస్టులు గత దశాబ్దకాలంగా తాను చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ప్రచారం కల్పించి తన ఉన్నతికి ఎంతో దోహదం చేశారని ప్రశంసించారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి కాప్రా జర్నలిస్టులతో సత్సంబంధాలు ఉన్నాయని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జిర్రిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి, సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి, గొల్లూరి అంజయ్య, గుండారపు శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త అంజిరెడ్డి, టీటీడీపీ రాష్ట్ర మాజీ కార్యదర్శి నీరుగొండ సతీష్ బాబు, బిజెపి డివిజన్ అధ్యక్షురాలు తుమ్మల సంధ్యారెడ్డి, చర్లపల్లి డివిజన్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్, బిజెపి సీనియర్ నాయకులు అంబటి వెంకటాచలం, కనుకుల రజనీకాంత్ రెడ్డి, జీవీఎన్ రావు, సుదుగు మహేందర్ రెడ్డి, బిజెపి హెచ్.బి కాలనీ డివిజన్ అధ్యక్షుడు రామ్ ప్రదీప్, సంపత్ రావు, రేగొండ వెంకులు, బిఆర్ఎస్ ఏఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి, మురళి పంతులు, బిఆర్ఎస్ కాప్రా డివిజన్ అధ్యక్షుడు బైరి నవీన్ గౌడ్, బిఆర్ఎస్ హెచ్ బి కాలనీ డివిజన్ మాజీ అధ్యక్షుడు వంజరి ప్రవీణ్ కరిపే, బిఆర్ఎస్ చర్లపల్లి డివిజన్ అధ్యక్షుడు నేమూరి మహేష్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకురాలు షేర్ మణమ్మ, బిఆర్ఎస్ నాయకులు గోగికర్ శివకుమార్, ఎస్ఎ. రహీం, రేగళ్ల సతీష్ రెడ్డి, శివసేన రాష్ట్ర కార్యదర్శి పూస శ్రీనివాస్, బిజెపి నాయకులు సుర్వి శ్రీనివాస్, టీవీఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి ఎం. శివానంద్, బిఆర్ఎస్ నాయకులు సుంకర సుశీల్, ఆర్యవైశ్య సంఘం నాయకులు గంప కృష్ణ గుప్తా, రేబెల్లి శ్రీనివాస్ గుప్తా, తిరుమల నగర్ కాలనీ అధ్యక్షులు మల్లేష్ గౌడ్, మహాత్మా గాంధీనగర్ కాలనీ అధ్యక్షులు బుడంపల్లి శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ మాజీ పారా మిలిటరీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బుర సైదయ్య గౌడ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.**భవాని నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో....** భవాని నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు జి. కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి కె. చిరంజీవి, కోశాధికారి సిహెచ్ వి. రామరాజు, ఉపాధ్యక్షులు బివి పుల్లారావు, కె. హనుమయ్య, సంయుక్త కార్యదర్శులు ఎన్. సదాలక్ష్మి, టి శ్రీనివాస్ గుప్తా, ఆర్గనైజింగ్ సెక్రటరీ సిహెచ్. అశోక్ రెడ్డి, స్పోర్ట్స్ కల్చరల్ సెక్రటరీ జి వెంకట్ రెడ్డి, సలహాదారులు వి. శేఖర్, వి. శ్రీరాములు, బి. శ్రీనివాస్ గుప్తా, ఎన్.జి. బాల గంగాధర్ రావు, పి. శివప్రసాద్, ఎన్. సురేందర్, కాలనీ నాయకులు మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.**గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కారం** గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన కమిటీని ఘనంగా సన్మానించారు. గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఉమ్మడి రాష్ట్రాల అధ్యక్షులు గున్నా రాజేందర్ రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి యానాల ప్రభాకర్, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎం. మధు, సుభాష్ చంద్రబోస్, ప్రభాకర్ తదితరులు హాజరై ప్రెస్ క్లబ్ సభ్యులను ఘనంగా సన్మానించారు.**ఘనంగా పదవీ ప్రమాణ స్వీకారం** కాప్రా ప్రెస్ క్లబ్ కార్యవర్గంతో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు.

ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ముఖ్య సలహాదారులు ఏంపల్లి పద్మారెడ్డి, బెలిదే అశోక్, అధ్యక్షులుగా మెరుగు చంద్రమోహన్, ఉపాధ్యక్షులుగా యూవాపురం రవి, దొమ్మాటి కిరణ్ కుమార్, గార్లపాటి శ్రీనివాస్ రావు, గోవిందుకుంట్ల ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా ముత్యం ముఖేష్ గౌడ్, సంయుక్త కార్యదర్శిగా డి. శ్రీనివాస్, కె. వెంకట్, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా ఓ. నరసింహ, కీర్తి శ్రీనివాస్, కోశాధికారి రామచంద్రమూర్తి, కార్యవర్గ సభ్యులుగా గంగి కృష్ణ, బుడంపల్లి నిరంత్ గౌడ్, తొడుపునూరు బాలకృష్ణ పదవి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు పటేల్ నరసింహ, యాట రాజు, వెంకటాపురం రవి, రామకృష్ణ, శ్రీహరి, రవి యాదవ్, వాసు, ఎండి. రియాజ్, మహేష్ పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య చికిత్స అందించాలి

**విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు: జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**








**ములుగు జిల్లా, మార్చి- 05 2026 ( పిసి డబ్ల్యూన్యూస్ ):**ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. వైద్య అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అత్యవసర పరీక్ష గది, వృద్ధాప్య వార్డు, పెడియాట్రిక్ వార్డు, ల్యాబొరేటరీ లను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రిలోని ఎన్ని విభాగాలు ఉన్నాయని, ఎంత మంది డాక్టర్ లు ఉన్నారని, ఎంత మంది సిబ్బంది ఉన్నారని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు సగటున ఎంతమంది ఇన్ పేషెంట్ గా అడ్మిట్ అవుతున్నారని తెలుసు కున్నారు. ఆసుపత్రిలో ఉన్న వార్డు లను కలియ తిరిగారు. ఇన్ పేషెంట్ తో కలెక్టర్ మాట్లాడుతూ వైద్య సిబ్బంది మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారా, మంచి ఆహారం పెడుతున్నారా అని ఆరా తీశారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. అవసరమైన ఔషధాలు అన్ని అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. గడువు ముగిసిన మందులను చెక్ చేయాలన్నారు. పేషెంట్లకు మందులు ఇచ్చే ముందు ఒకటికి రెండుసార్లు చెక్ చేయాలని సూచించారు. పేషంట్లకి అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే గర్భిణీ స్త్రీలకు వివిధ రకాల టెస్టులను ప్రభుత్వ ఆసుపత్రిలోనే చేయాలన్నారు. గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించాలని, సమయ పాలన పాటించాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు హెల్త్ ప్రొఫైల్ చెక్ చేయాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, వైద్యులు, సిబ్బంది అందరూ అంకితభావంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని అన్నారు. ఆసుపత్రిలోని అన్ని విభాగాలను, పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.నిర్మాణంలో ఉన్న అదనపు గదుల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణం పనులను త్వరగా పూర్తి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమం లో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్. చంద్రశేఖర్, డాక్టర్స్ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారం అందించడంలో నిర్లక్ష్యం వద్దు

**• అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన మున్సిపల్ చైర్మన్**




**కల్లూరు, మార్చి 5 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మున్సిపాలిటీ పరిధిలో ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ శ్రీకారం చుట్టారు. గురువారం మున్సిపాలిటీ పరిధి 3, 4 వార్డులలో కౌన్సిలర్లు దాసరి సుధారాణి, భూక్య రాంబాయి తో కలిసి పర్యటించారు. హౌసింగ్ కార్పొరేషన్ రిటైర్డ్ ఏ ఈ ప్రేమేశ్వరరావు చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్,వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి, కౌన్సిలర్ల భూక్య రాంబయ్, దాసరి సుధారాణి లను శాలువాలతో సన్మానించారు. పర్యటనలో భాగంగా నూతన అంబులెన్స్ ను చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మూడు నాలుగు వార్డులలో సమస్యలను ప్రజల వద్ద నుండి నేరుగా తెలుసుకున్నారు. వార్డు పర్యటనలో భాగంగా సబ్ కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా ఉన్న రెండు అంగన్వాడీ సెంటర్లను ఇంగ్లీష్ మీడియం పాఠశాలను సందర్శించారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు విద్యాబోధన ఎలా జరుగుతుందని అంగన్వాడీ టీచర్లను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు, బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు ఇచ్చే పౌష్టిక ఆహారము మెనూ ప్రకారం సక్రమంగా అందుతుందా లేదా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు అందించే ఆహారాన్ని స్వయంగా పరిశీలించి చిన్నారులతో ముచ్చటించారు. అనంతరం బాలింతలకు చిన్నారులకు ఇచ్చే కోడిగుడ్లను పరిశీలించి గుడ్ల పరిమాణం తక్కువగా ఉండటంతో సిడిపిఓ నిర్మలా జ్యోతి తో చరవాణిలో మాట్లాడి గుడ్లు సరఫరా చేసే కాంట్రాక్టర్ తో మాట్లాడి అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేసే గుడ్ల పరిమాణం పెద్దగా ఉండే గుడ్లను ఆయా కేంద్రాలకు సరఫరా చేయించాలని అన్నారు. చిన్నారులకు ఇచ్చే గుడ్ల పరిమాణం చిన్నగా ఉండటం వల్ల సరైన పోషకాహారం అందదని అన్నారు. పౌష్టిక ఆహారం అందించే విషయంలో నిర్లక్ష్యం చెయ్యొద్దని, నిర్లక్ష్యం చేస్తే ఎవర్ని ఉపేక్షించేది లేదని ఆయన అన్నారు. అనంతరం ఎంపీపీ ఎస్ స్కూల్ ను సందర్శించి విద్యార్థులకు అందించే మెనూ పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి టీచర్ల పనితీరును తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు మున్సిపాలిటీ మేనేజర్ నంది శెట్టి నాగేశ్వరావు, టౌన్ అధ్యక్షుడు ఉస్మాన్, నాయకులు నోటి కృష్ణారెడ్డి, యాస శ్రీకాంత్, రాజబోయిన శ్రీనివాసరావు, ఇబ్రహీం, మున్సిపాలిటీ సిబ్బంది, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పంచాయితీ కార్యలయానికి జలగం వెంగళ రావు భవన్ నామకరణం చేయాలి




GOVERNMENT OF TELANGANA
DISTRICT PANCHAYAT OFFICE, KHAMMAM

Memo.Rc.No. P5/2405/2019. Dt: .12.2019.

Sub:- PANCHAYATS - Naming of Gram Panchayat Building at Peruvancha village of Kallur Mandal in Khammam District as Jalagam Vengal Rao Bhavan - instructions issued.

Ref: 1.Lr.Rc.No.A1/101/2019 of Mandal Parishad Development Officer, MPP, Kallur, dt:19.09.2019.
2.G.O.Ms.No.24 of PR&RD(Pts.II) Dept, dated:15.05.2018.

&*&*&

The attention of Panchayat Secretary,Gram Panchayat, Peruvancha of Kallur Mandal is invited to the reference 1st cited, the Mandal Parishad Development Officer has informed that, Sri Kondapalli Srinivas Rao, MPTC Member, Peruvancha has requested to name the Gram Panchayat building as "Jalagam Vengal Rao Bhavan".

Vide reference 2nd cited, the Principal Secretary, Panchayat Raj and Rural Development, TS. Hyderabad have issued orders to name of Gram Panchayat building of Peruvancha village Kallur Mandal in Khammam District as "Jalagam Vengal Rao Bhavan".

Therefore, the Panchayat Secretary, Gram Panchayat, Peruvancha of Kallur Mandal is directed to implement the Government orders issued vide G.O.Ms.No.24, dt:15.05.2018 and report compliance.

The Divisional Panchayat Officer/ Mandal Panchayat Officer, Kallur is directed to guide the Sarpanch and Panchayat Secretary in implementing the orders and report compliance.

District Panchayat Officer, Khammam.

To
The Panchayat Secretary,Gram Panchayat, Peruvancha of Kallur Mandal.
Copy to the Sarpanch/Upa Sarpanch, Gram Panchayat, Peruvancha of Kallur Mandal.
Copy to Mandal Panchayat Officer, Kallur.
Copy to the Mandal Parishad Development Officer, MPP,Kallur.
Copy to the Divisional Panchayat Officer, Kallur.
Copy submitted to the District Collector, Khammam for favour of information.

Scanned by CamScanner

**కల్లూరు, మార్చి 05 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మండల పరిధిలో పేరువంచ గ్రామ పంచాయితీ కార్యాలయానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి సర్దార్ జలగం వెంగళ రావు భవన్ నామకరణం చేయాలని జలగం అనుచరులు మాజీ ఎంపీటీసీ కొండపల్లి శ్రీనివాస రావు, సీనియర్ నాయకులు కొండపల్లి రాధాకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూసత్తుపల్లి మున్సిపల్ కార్యాలయమునకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి సర్దార్ జలగం వెంగళరావు పేరు పెట్టినందుకు నాయకులకు, పాలకులకు, సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ లకు అభినందనలు తెలిపినారు. పేరువంచ గ్రామ పంచాయితీ కార్యాలయానికి కూడా స్వర్గీయ సర్థార్ జలగం వెంగళ రావు పేరు పెట్టాలని కోరారు. గత ప్రభుత్వంలో పంచాయితీ రాజ్ శాఖ ద్వారా 15 మే నెల 2018న ఆర్డర్ కాపి ని పంచాయతీ కార్యదర్శి, గ్రామ సర్పంచ్, ఎంపీవో, జిల్లా కలెక్టర్ లకు పంపడం జరిగిందని తెలిపారు.అప్పటి పాలక వర్గం జివో ని రాజకీయ కారణాల వలన పేరు పెట్టకుండా నిలిపి వేశారని తెలిపినారు.ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ రాష్ట్రములో, జిల్లా, నియోజకవర్గం, గ్రామం లో అధికారం లో ఉన్నందున సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఇట్టి విషయం పై దృష్టి సారించి పేరువంచ గ్రామ పంచాయితీ కి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సర్దార్ జలగం వెంగాళరావు పేరును పెట్టాలని, పేరువంచ ప్రజల కోరిక ని తీర్చాలని మాజీ ఎంపీటీసీ కొండపల్లి శ్రీనివాస రావు, కొండపల్లి రాధాకృష్ణ కోరారు.

# ప్రైవేట్ పాఠశాలల డ్రైవర్లకు ఆరోగ్య పరీక్షలు





**సత్తుపల్లి, మార్చి 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఖమ్మం జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకుసత్తుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల ప్రైవేట్ పాఠశాలల బస్సు డ్రైవర్లకు గురువారం ఆరోగ్య పరీక్షలు నిర్వహించినట్లు సీఐ తుమ్మలపల్లి శ్రీహరి అన్నారు.స్థానిక పోలీసు స్టేషన్ ఆవరణలో సీఐ తుమ్మలపల్లి శ్రీహరి ఆధ్వర్యంలో సత్తుపల్లి లయన్స్ క్లబ్, సత్తుపల్లి లయన్స్ క్లబ్ మేధ సహకారం తో జరిగిన వైద్య శిబిరంలో డ్రైవర్లకు కంటి పరీక్షలు, షుగరు, బీపీ పరీక్షలు నిర్వహించారు. సత్తుపల్లి సీ ఐ శ్రీహరి అద్వర్యం లో జరిగిన కార్యక్రమంలో ఎస్సై ప్రదీప్, లయన్స్ క్లబ్, ప్రైవేట్ విద్యాసంస్థల నిర్వాహకులు నాయుడు వెంకటేశ్వర రావు, ప్రభాకరరెడ్డి, శ్రీనివాసరెడ్డి, రమేష్, గోగడ రవికుమార్, మురళి, శ్రీనివాసరావు, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.




**ములుగు జిల్లా, మార్చి 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణం పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ ఇంచర్ల శివారు లోని ఎర్రి గట్టమ్మ వద్ద నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ భవన నిర్మాణ పనులు అత్యంత నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎలక్ట్రిసిటీ, ఫ్లోరింగ్, పెయింటింగ్ తదితర పనులను వేగంగా పూర్తి చేయాలని నిర్మాణ పనులలో నిర్లక్ష్యం వహించకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈఈ అజయ్ కుమార్, డి ఈ లింగ రెడ్డి, గుత్తేదారు కృష్ణ , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




# తప్పుడు ధ్రువపత్రాలతో సీఈఓగా చలామణి

**చర్యల కోసం నేషనల్ గ్రీవెన్స్ లో ఫిర్యాదు**

**కమిషన్ సంగతి తేల్చారు సరే.... దీని మాటేంటి**


**కల్లూరు విశాల సహకార సంఘంలో సంచలనం...**

**రికార్డుల్లో పేరు లేనివాడు బాధ్యతలు ఎలా చేపట్టాడు...?**

**తీర్మానాలు, ఆడిట్ రిపోర్టులు, సర్వీస్ రిజిస్టర్‌పై తీవ్ర అనుమానాలు....**

**జిల్లా అధికారుల తక్షణ జోక్యం అవసరం**

**మాజీ సొసైటీ డైరెక్టర్ కిష్టం శెట్టి నరసింహారావు**


THE LARGE SIZED COOPERATIVE CREDIT SOCIETY LTD ,KALLURU, KALLURU (MANDAL ) KHAMMAM DISTRICT

STATEMENT SHOWING THE PARTICULARS OF STAFF WORKING IN THE SOCIETY as on 31.03.2019


| | Name of the Employee | Date of birth | Qualification | Present Cadre | Date of Entry in to Service | Scale of pay | Pay | DA | HRA | Other Allowances | Total Salary | P F Society Contribution | Gross Salary |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | M V R B chary | 30.01.1963 | BA JDC | C.E.O | 01.12.1983 | 1640-4570 | 5290 | 20308 | 529 | 180 | 26320 | 3072 | 29392 |
| 2 | P PULLARAO | 31.07.1964 | SSC JDC | Staff Asst | 12.11.1990 | 1585-4015 | 3855 | 14799 | 385 | | 19039 | 2238 | 21277 |
| 3 | B SRINIVASARAO | 10.06.1979 | BA JDC | SUB Staff | 06.04.2006 | 1540-3120 | 1950 | 7486 | 300 | | 9736 | 1132 | 10868 |
| | | | | | | | 11095 | 42593 | 1214 | 180 | 55095 | 6442 | 61537 |

Public Information Officer
O/o. District Co-operative Officer.
KHAMMAM.

AR/Kallur







To,

The Registrar of Co-operative Societies, Telangana.

3rd Floor, Gruhakapla Building,

Nampally, Hyderabad.

Sub: LSCS, Kalluru CEO గా తప్పుడు ధ్రువపత్రాలతో చలామణి అవుతున్న వ్యక్తిపై, రికార్డులన్నిటిని క్షుణ్ణంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకొనుట గురించి.

Ref 1: LSCS, Kalluru నందు జరుగుతున్న అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకొనగలరు అని Grievance నందు ఇచ్చిన నా యొక్క పిర్యాదు లేఖ తేది.04.11.2024.

Ref 2: LSCS, Kalluru గురించి Grievance లో ఇచ్చిన పిర్యాదుపై విచారణ జరిపి N.ushaRani గారు సమర్పించిన నివేదిక, తేది.25.11.2024.

Ref 3: LSCS, Kalluru సంఘమునకు సంబంధించి 2014-15 నుండి 2022-23 వరకు Audit Reports.

Ref 4: LSCS, Kalluru కు సంబంధించి DCCB-Khammam వారు చేసిన, Quarterly Inspection Reports 01.04.208 నుండి 31.12.2020 వరకు

Respected Sir,

LSCS - Kalluru నందు జరుగుతున్న అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకొనగలరు అని Grievance నందు ఇచ్చిన నా యొక్క పిర్యాదు లేఖ తేది.04.11.2024 లో భాగంగా, N.UshaRani గారు ది.07.11.2024 న సంఘము నందు విచారణ చేపట్టారు.

సంఘ CEO గా, Staff Assistan ను కాదని Sub Staff కు ఏ విధంగా బాధ్యతలు అప్పగించారు అనే అభియోగంపై అభియోగం మోపబడిన సంఘ CEO అయిన బీరవల్లి శ్రీనివాసరావు ఇచ్చిన లిఖిత పూర్వక సాక్ష్యంలో, అతను 2006 లో

**కల్లూరు, మార్చి 5 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ధాన్యం కమిషన్ సంగతి తేల్చారు సరే అక్రమంగా సీఈవో గా చలామణి అవుతున్న వ్యక్తిపై మాత్రం చర్యలు ఎందుకు తీసుకోలేదని నిలదీస్తున్న విశాల సహకార పరపతి సంఘం మాజీ డైరెక్టర్ కిష్టంశెట్టి నరసింహారావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. విశాల సహకార పర్పస్ సంఘం లో అక్రమంగా చలామణువుతున్న సీఈఓ కు కొమ్ము కాసింది ఎవరు...? ఎందుకు నిగ్గు తెల్చడం లేదు దీనిపై కూడా సమగ్ర విచారణ జరపాలని అడుగుతున్న మాజీ సొసైటీ డైరెక్టర్ కిష్టం శెట్టి నరసింహారావు. సంబంధిత అధికారుల నుండి సరియైన విచారణ జరగటం లేదని నేషనల్ గ్రీవెన్స్ ఆశ్రయించిన కృష్ణశీశెట్టి దీనిపై స్పందించిన నేషనల్ గ్రీవెన్స్ తెలంగాణ ప్రభుత్వంకు, సంబంధిత సహకార శాఖకు జిల్లా కలెక్టర్ కు, తగిన విచారణ నిమిత్తము ఆదేశాలు జారీ చేసిన సంఘటన వెలుగు చూసింది. చర్యలు తీసుకోకపోవడంలో సర్వత్ర విమర్శలు వెళ్ళువెత్తుతున్నాయి. కల్లూరు విశాల సహకార పరపతి సంఘంలో సీఈఓగా వ్యవహరిస్తున్న బీరవెల్లి శ్రీనివాసరావు నియామకం, హోదా, ప్రమోషన్ వ్యవహారం పై తీవ్ర వివాదం నెలకొంది. తప్పుడు ధ్రువపత్రాలతో ఆయన సీఈఓగా చలామణి అవుతున్నారని ఆరోపిస్తూ, సంబంధిత రికార్డులన్నింటినీ స్వాధీనం చేసుకుని సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని కిష్టంశెట్టి ప్రభుత్వాన్ని కోరారు.తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో సహకార శాఖకు 11 ఏప్రియల్ 2024 న గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేయగా, 7 నవంబర్ 2024 న విచారణ అధికారి ఉషారాణి సంఘంలో పరిశీలన చేపట్టారు. అయితే విచారణలో పలు కీలక అంశాలు పట్టించుకోలేదని ఫిర్యాదుదారు ఆరోపిస్తున్నారు. **నేను క్లర్క్‌గా మాత్రమే చేరాను** సంఘ సీఈఓగా వ్యవహరిస్తున్న బీరవెల్లి శ్రీనివాసరావు తన లిఖిత పూర్వక వాంగ్మూలంలో 2006 లో క్లర్క్‌గా మాత్రమే చేరాను, సబ్ స్టాఫ్‌గా పనిచేయలేదని పేర్కొన్నట్లు సమాచారం. కానీ ఆడిట్ రిపోర్టులు, బ్యాంక్ త్రైమాసిక తనిఖీ నివేదికల్లో ఆయనను సబ్ స్టాఫ్ గా చూపినట్టు ఆధారాలు ఉన్నాయి. తీర్మానాల్లో పేరు లేదు, ప్రమోషన్ ఎంట్రీ లేదుజీ.ఓ.ఎంఎస్. నెం.151 ప్రకారం సంఘంలో ఎం.వి.ఆర్.బి.చారి సీఈఓగా, పి.పుల్లారావు స్టాఫ్ అసిస్టెంట్‌గా మాత్రమే తీర్మానాల్లో నమోదు చేసినట్టు తెలుస్తోంది. బీరవెల్లి శ్రీనివాసరావు పేరు ఎక్కడా స్టాఫ్ అసిస్టెంట్ గానీ, ప్రమోషన్ పొందిన ఉద్యోగిగా గానీ నమోదు కాలేదని ఫిర్యాదు దారు పేర్కొన్నారు.31 మార్చ్ 2021న జరిగిన తీర్మానంలో సీఈఓ బాధ్యతలు అప్పగించడం మాత్రమే ఉందని, కానీ సీఈఓగా ప్రమోషన్ అని ఎక్కడా నమోదు కాలేదని ఆరోపిస్తున్నారు. సర్వీస్ రిజిస్టర్‌లో కూడా ప్రమోషన్ ఎంట్రీ లేనట్టు తెలిపారు. అంతేకాకుండా, తీర్మానం పుస్తకంలో చివరలో వేరే చేతి రాతతో పదాలు ఇరికించి రాసినట్లు అనుమానం వ్యక్తమవుతోందనీ కిష్టశీ శెట్టి తెలిపారు. విచారణలో కీలక రికార్డులు **పరిగణనలోకి తీసుకోలేదా అన్న అనుమానాలు రేకెత్తిస్తున్నాయి...?** ఫిర్యాదు మేరకు జరిగిన విచారణలోపూర్వ సీఈఓ వాంగ్మూలం తీసుకోలేదనిపాలకవర్గ తీర్మానాలు పరిశీలించలేదనిజిల్లా సహకార అధికారి ఉత్తర్వులు చూడలేదనివార్షిక ఆడిట్ రిపోర్టులు, బ్యాంక్ మూడు నెలల ఇన్స్పెక్షన్ నివేదికలు పరిగణనలోకి తీసుకోలేదనిఆరోపిస్తున్నారు. ఇన్ని ఆధారాలు ఉన్నప్పటికీ సరియైన సాక్ష్యాలు లేవు అంటూ విచారణ ముగించారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. **ఆడిటర్‌గా ఉన్న సమయంలో ధ్రువీకరణ ఎలా...?** విచారణ అధికారి గతంలో 2018-19 ఆర్థిక సంవత్సరంలో అదే సంఘానికి ఆడిటర్‌గా పనిచేసినట్టు సమాచారం. ఆ సమయంలో బీరవెల్లి శ్రీనివాసరావును సబ్ స్టాఫ్‌గా ధ్రువీకరించినట్టు ఆధారాలు ఉన్నాయి. దేని ఆధారంగా ధ్రువీకరించారు అన్న ప్రశ్నకు సమాధానం లేదని ఫిర్యాదుదారు ప్రశ్నిస్తున్నారు.రికార్డులన్నీ స్వాధీనం చేసుకోవాలి, తీర్మానం పుస్తకం, క్యాష్ వోచర్లు, ఆడిట్ రిపోర్టులు, సర్వీస్ రిజిస్టర్, బ్యాంక్ తనిఖీ నివేదికలు తదితర పత్రాలన్నిటినీ జిల్లా సహకార అధికారి స్వాధీనం చేసుకుని సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు.రికార్డుల్లో లేని హోదాతో సీఈఓగా వ్యవహరించడం చట్ట విరుద్ధం : సభ్యుల నమ్మకాన్ని ద్రోహం చేసిన వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలి అని ఫిర్యాదుదారు ప్రభుత్వాన్ని కోరారు. నేషనల్ గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేయడంతో ఈ వ్యవహారం కల్లూరు సహకార వర్గాల్లో సంచలనంగా మారింది. ఎట్టకేలకు చేసిన అక్రమాలలో ఒకటైన బయటపడిందని అధికారులను అభినందిస్తూ ధాన్యం కమిషన్ సంగతి సరే అక్రమార్గంలో అధికారిగా సీఈఓ గా అక్రమార్గములలో చలామణి అవుతున్న సంగతి ఇంకా తేలలేదా అంటూ ప్రజలు నవ్వుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మేము చేసిన పోరాటం ఫలించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ అక్రమ సీఈఓ సంగతి వెలుగులోకి తెస్తామని కిష్టం శెట్టి అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పారదర్శక విచారణ చేపట్టి నిజాలు వెలికితీయాలనే డిమాండ్ జోరందుకుంది. ధాన్యం కమిషన్ సంగతి తేల్చిన అధికార యంత్రాంగం తప్పుడు పత్రాలతో అక్రమంగా సీఈఓ గా చలామణి అవుతున్న వ్యక్తిపై పటిష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# మైనార్టీ గురుకుల విద్యార్థులకు ఇఫ్తార్ విందు







**హనుమకొండ:మార్చి 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** పవిత్రమైన రంజాన్ మాసంలో ఉపవాస దీక్ష చేస్తున్న వరంగల్ లోని మైనారిటీ విద్యార్థులకు అజీమ్ అప్సాన దంపతులు,మరియు మహమ్మద్ అఖిల్ ఆధ్వర్యంలో 280 మంది విద్యార్థులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతి, సహనం, సేవాగుణం, ఆధ్యాత్మిక చింతనతో కూడినదే ఈ రంజాన్ మాసం. సమాజంలో సామరస్యం పెంపొందించడమే ఇఫ్తార్ విందుల లక్ష్యం అన్నారు.

# ముస్లిం సోదరుల ఆత్మీయ ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి





**పులివెందుల మార్చి 5 (పిసిడబ్ల్యూ న్యూస్):-** పులివెందుల పట్టణంలోని బైపాస్ రోడ్డులో ఉన్న మహమ్మదీయ మసీదులో ఓతూరు రసూల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఓతురు రసూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముస్లిం సోదరుల ఆహ్వానం మేరకు మసీదుకు చేరుకున్న ఎంపీ అవినాష్ రెడ్డిని నిర్వాహకులు సాదరంగా ఆహ్వానించి,శాలువాలతో ఘనంగా సత్కరించారు.రంజాన్ పవిత్రతను చాటిచెప్పేలా నిర్వహించిన ఈ ఇఫ్తార్ విందులో ఎంపీ ముస్లిం సోదరులతో కలిసి ఆత్మీయంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ రంజాన్ మాసం క్రమశిక్షణకు, దాతృత్వానికి మరియు సోదరభావానికి ప్రతీకని,కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి ఉండాలన్నదే మన ప్రియతమ నేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆకాంక్ష అని అన్నారు.పవిత్రమైన రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేపట్టడం ద్వారా భక్తిభావం పెంపొందుతుందని ముస్లిం సోదరులందరికీ అల్లాహ్ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని పులివెందుల నియోజకవర్గంలో మసీదుల అభివృద్ధికి మరియు ముస్లిం సోదరుల అవసరాలకు మేము ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు.పులివెందుల మున్సిపల్ వైస్ ఛైర్మన్ వైఎస్ మనోహర్ రెడ్డి,మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ హాఫిజ్, మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ చిన్నప్ప, నూరుల్లా,కార్పెంటర్ బాబా,షబ్బీర్,మహమ్మద్ భాష,హమీద్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ముస్లిం పెద్దలు పాల్గొని ప్రార్థనలు నిర్వహించారు.

# ప్రజలను ముంచే ..మూసీ అభివృద్ధి తగదు !

అభివృద్ధి పేరిట అరాచకాలు, దాని వెనక సంపాదన లక్ష్యాలు..తప్ప ప్రజల పక్షాన ఆలోచించే ప్రభుత్వాలు కానరావడం లేదు. ప్రజలకు ఏం చేస్తే బాగుపడతారన్న ఆలోచనలు చేయడం లేదు., తాయిలాలతో ఓట్లు దండుకుని పాలన చేసే రోజులు పోవాలి. స్వాతంత్ర్యం లభించి 79 ఏళ్లు పూర్తి కావస్తున్న వేళ .. ఇంకా పేదరికం తాండవించ డానికి పాలకుల దూరదృష్టి, చిత్తశుద్ధి లోపమే ప్రధాన కారణం. ప్రజల నుంచి పన్నుల రూపంలో వస్తున్న డబ్బును సమర్థంగా నిర్వహించడం లేదు. నేటికీ కిలో రూపాయి బియ్యం అందించడం ప్రజలను అవమాన పర్చడమే. పేదరికం పేరుతో నాలుగు రాళ్లు విదిలించి తమ పబ్బం గడుపుకోవడం, దాని వెనక ఉన్న అధికారదాహం గుర్తించాలి. పథకం ఏదైనా ప్రజలను మభ్య పెట్టడం ఒకటయితే..అధికారం అంటిపెట్టు కోవడం దాని లక్ష్యంగా మారింది. అన్నింటికి మించి తెలంగాణ రావాలని, కావాలని కొట్లాడిన ప్రజలంతా దగాపడ్డారు. మోసపోయారు. కానీ తెలంగాణ పేరుతో తీపికబుర్లు చెప్పిన వారంతా అందలం ఎక్కారు. కెసిఆర్ కుటుంబం ఇందులో ముందున్నది. లక్షల కోట్ల అప్పు మన నెత్తిన పెట్టి, అధికారం పోయినా తామే అభివృద్ధి చేశామని నంగనాచి కబుర్లు చెబుతోంది. మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ వంటి ప్రాజెక్టుల పేరుతో ఊర్లు ఖాళీ చేయించారు. భూములు గుంజుకున్నారు. వారిని రోడ్డు పడేశారు. ఊళ్లకు ఊళ్లు మాయమయ్యాయి. ఆ ప్రాజెక్టుల్లో మా ఊరు ఉందని చూసుకుని మురిసేలా ..వారి జీవితాలను మాత్రం బాగు చేయాలేదు. ఏనాడు కూడా ఆ ప్రజల గురించి కెసిఆర్ ఆలోచించలేదు. ఫార్మాసిటీ పేరుతో కూడా అలాగే భూములను లాగేసుకున్నారు. ఇక కెసిఆర్‌ను తిట్టి, ఆయన తెలంగాణను అడ్డంగా దోచుకున్నాడని చెప్పి, ప్రజల మద్దతు పొంది అధికారం చేపట్టిన రేవంత్ రెడ్డి చేస్తున్నదేమిటి? ఆయన కూడా అదే దారిలో పాలన సాగిస్తున్నాడు. అన్నీ మంచే చేస్తున్నానని చెప్పే ప్రచార క్రమంలో ప్రజలను విస్మరిస్తున్నారు. ప్రజలను విస్మరించి, వారిని గోసపెట్టి చేపట్టే పనులతో ఏం బావరుకుందామని అనుకుంటున్నారో చెప్పాలి. హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడంలో కానీ, మూసీ నుంచి మురికిని తరిమి వేయడంలో కానీ ప్రజలకు అభ్యంతరం ఉండదు. ఎక్కడో సర్దార్ సరోవర్ ప్రాజెక్టులో అత్యంత ఎత్తయిన పటేల్ విగ్రహాన్ని కట్టారని, హైదరాబాద్‌లో అంతకు మించి గాంధీ విగ్రహం కట్టడం లక్ష్యంగా చేస్తున్న ప్రయత్నంలో ఆంతర్యం బోధపడనిది కాదు. మూసీ అభివృద్ధి వరకు బాగానే ఉంది. కానీ భారీ విగ్రహాలతో సాధించేదేముంది. గాంధీకి భారీ విగ్రహం లేకుంటే ఆ మహాత్ముడికి వచ్చే నష్టం ఏమీ లేదు. కానీ ఈ విగ్రహం పేరుతో, మూసీ ప్రక్షాళన పేరుతో వేలాదిమంది ప్రజలను నిరాశ్రయులను చేయాలన్న కుటిల యత్నాలను ప్రతి ఒక్కరూ ఖండించాల్సిందే. మూసీ పరివాహక ప్రాంతంలో తరలించా లనుకుంటున్న ప్రజలకు ముందుగా ఎక్కడ ఇళ్లు నిర్మిస్తారో చెప్పండి. ఉన్న భూములను వేలం వేస్తూ పోతున్న రేవంత్ ప్రభుత్వం ఈ పేదలకు ఎక్కడ భూములు ఇస్తుందో ముందు చెప్పాలి. హైదరాబాద్ నగర అభివృద్ధిలో భాగంగా పేరుతో మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో చేపడుతున్న మూసీ నది అభివృద్ధి ప్రణాళిక కారణంగా ఎన్నివేల కుటుంటంబాలు రోడ్డున పడతాయో చెప్పాలి. ఖమ్మం జిల్లాలో రాత్రికి రాత్రి భూదాన్ భూముల పేరుతో ప్రజలను రోడ్డున పడేశారు. ఉన్న జాగాల్లోనే వారిని ఎందుకు ఉండనీయడం లేదు. కొత్తగా ఇందిరమ్మ ఇళ్లను కట్టిస్తామని చెప్పడం దగా చేయడం తప్ప మరోటి కాదు. ఉన్న భూములను అమ్ముకోవడం, ఉన్నావారిని ఖాళీ చేయించడం ద్వారా తెలంగాణ ప్రజలను రాచి రంపాన పెడుతున్న ఈ ప్రభుత్వ చర్యలను ప్రజలు నిలదీయాల్సిందే. నగరంలో మూసీ ప్రక్షాళన పేరుతో గాంధీ సరోవర్ ప్రాజెక్టు ప్రత్యేక ఆకర్షణగా ప్రచారం చేస్తున్నారు. మూసీ నదిని శుద్ధి చేసి, రివర్ ఫ్రంట్‌గా తీర్చిదిద్ది, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలన్న ప్రభుత్వం సంకల్పం మంచిదే అయితే ప్రజలు కూడా స్వాగతిస్తారు. కానీ అభివృద్ధి పేరుతో వారి గూడును చెదరగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. నిజంగానే వారిని ఈ ప్రాజెక్టులో భాగస్వామ్యం చేస్తే ప్రణాళిక గొప్పగా ముందుకు సాగుతుంది. మూసీ అభివృద్ధి మంచి సంకల్పమే అయితే ఖాళీ చేయించే వారికి భూమికి భూమి, ఇల్లుకు ఇల్లు, ఫ్లాట్‌కు ఫ్లాట్ ఎక్కడ ఇస్తారో ముందుగా ప్రకటించాలి. అక్కడ కాలనీలు అన్ని వసతులతో నిర్మించాలి. మీరు ఇవ్వాలను కుంటున్న పిచ్చుక గూడు ఇందిరమ్మ ఇళ్లతో ప్రజలను మభ్య పెట్టరాదు. మూసీ నదిని శుద్ధి చేయాల్సిందే. ఈకంపును దూరం చేయాల్సిందే. పర్యావరణ పునరుద్ధరణ జరగల్సిందే. వరద నియంత్రణ చేయల్సిందే. పర్యాటకాభివృద్ధి కూడా రావాల్సిందే. ఇవన్నీ నగర ప్రజలు కోరుకుంటున్నవే. మీరు చేస్తానంటే వద్దని అనడం లేదు. కానీ ప్రజలను ఏమార్చి వారిని తరిమి కొట్టి ఇదంతా చేయడం ద్వారా



వచ్చే ప్రయోజనాలను పొందాలన్న యత్నం మాత్రం సరికాదు. గత కొన్ని దశాబ్దాలుగా మూసీ కాలుష్యానికి గురైందన్నది కళ్లకు కనిపిస్తున్న నిజం. ప్రభుత్వం ప్రకటిస్తున్న మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి కేవలం కార్పోరేట్ ప్రయోజనాలకే అన్న అపోహ ఉంది. అయితే మూసీ వెంట ఉన్న ప్రజల నివాస హక్కులు, జీవనోపాధి, భద్రత గాలికి వదిలేసి ముందుకు సాగాలన్న నిరంకుశ విధానమే సరికాదు. దీనినే ప్రతి ఒక్కరు ప్రశ్నిస్తున్నారు. అభివృద్ధి పేరుతో ప్రజల గూడును, ఇంటితో వారికున్న అనుబంధాన్ని నిరంకుశంగా తొలగిస్తామంటే కుదరదు. హైదరాబాద్ నగరంలో మొత్తం 55 కిలోమీటర్ల పరిధిలో మూసీని శుభ్రపరిచి పునరుద్ధరించాలన్న సంకల్పాన్ని అక్కడ నివసిస్తున్న ప్రజలు కూడా స్వాగతించేలా కార్యాచరణ ఉండాలి. వారిని కూడా ఈ అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలి. ఇక్కడ నివసిస్తున్న వారిని తరలిస్తే..మూసీ కంపు నుంచి బయట పడ్డామన్న భావన ప్రజల్లో రావాలి. అంతకన్నా మంచి ప్రాంతంలో వారికి ఇల్లు కట్టించి ఇవ్వాలి. ఆకర్షణీయమైన మూసీ ప్రాజెక్టులో ప్రజలను ఇబ్బందులకు గురిచేయకుండా కాపాడే ప్రణాళిక ఉండాలి. పునరావాసం అన్నది మూసీ ప్రక్షాళనకు మించిన ప్రాజెక్టులా ఉండాలి. ఇక్కడినుంచి తరలించిన వారు నివసించే ప్రాంతం మరో ప్రత్యేక పర్యాటక ప్రాంతంగా మారాలి. ఒక నివాసాన్ని కూల్చడం సులభం. కానీ ఒక సమాజాన్ని మళ్లీ నిర్మించడం కష్టసాధ్యం. పునరావాసం అంటే కేవలం కొత్త ఇల్లు కట్టివ్వడం కాదు. అదే పరిసరాల్లో ఉపాధి అవకాశాలు, విద్య, వైద్యం, రవాణా సౌకర్యాలు కల్పించడం కూడా అంతే అవసరం. లేకపోతే ప్రజలు మానసికంగా కృంగి కృశించి పోతారు. గతంలో జరిగిన అనుభవాల దృష్ట్యా మూసీ పరివాహకంలో ప్రజలను తరలించే ప్రక్రియ పారదర్శకంగా సాగాలి. వారికి ఉత్తేజాన్ని కలిగించేలా ఉండాలి. ఈ ప్రాజెక్టులో భాగమైనందుకు వారంతా ఆనందించేలా ఉండాలి. అంతేకానీ రోడ్డున పడేసే కార్యక్రమం కారాదు. అప్పుడు కెసిఆర్ పాలనకు, రేవంత్ పాలనకు తేడాలేదన్న భావన కలుగుతుంది. ఆ ఒక్కటి చాలు చితి పెట్టడానికి అని గుర్తించాలి.

## ట్రంప్‌కు మరో ఎదురుదెబ్బ

**• దిగుమతుల సుంకాలను తిరిగి చెల్లించాల్సిందే • అమెరికన్ ట్రేడ్ కోర్టు తీర్పు**



**వాషింగ్టన్,మార్చి5:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. దిగుమతులపై విధించిన సుంకాలను తిరిగి చెల్లించాల్సిందేనని ట్రేడ్ కోర్టు తీర్పు ఇచ్చింది. ఇటీవల 1977 అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టం కింద ట్రంప్ విధించిన భారీ టారిఫ్‌లను సుప్రీం కోర్టు రద్దు చేసింది. ఇకపై ఈ టారిఫ్‌ల వసూళ్లు నిలిపివేయాలని కోర్టు అధికారులకు ఆదేశించింది. అయితే, ఇప్పటికే వసూలు చేసిన సుంకాలను తిరిగి ఇవ్వాలా లేదా అన్న అంశంపై స్పష్టత ఇవ్వలేదు. తాజాగా ట్రేడ్ కోర్టు తీర్పుతో ఆ విషయంపై స్పష్టత వచ్చింది. అట్మస్ ఫిల్ట్రేషన్ అనే సంస్థ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయమూర్తి రిచర్డ్ ఈటన్, ఈ సుంకాలు చెల్లించిన దిగుమతిదారులు రీఫండ్ పొందేందుకు అర్హులని పేర్కొన్నారు. అలాగే టారిఫ్‌ల రీఫండ్‌కు సంబంధించిన కేసులను తానే పర్యవేక్షిస్తానని తెలిపారు. అమెరికాలోకి దిగుమతయ్యే వస్తువులపై విధించిన సుంకాలు సాధారణంగా 'లిక్విడేషన్' అనే పక్రియ ద్వారా ఖరారు అవుతాయి. ఈ పక్రియలో కస్టమ్స్ అధికారులు నిర్ణయించిన సుంకాలపై దిగుమతిదారులు అభ్యంతరం వ్యక్తం చేయడానికి 180 రోజుల గడువు ఉంటుంది. ఆ గడువు దాటితే నిర్ణయించిన మొత్తాన్ని చెల్లించాల్సిందే. ఇప్పటికే లిక్విడేషన్ పక్రియ పూర్తయిన దిగుమతుల విషయంలో కూడా టారిఫ్‌లు లేకుండా కొత్తగా లెక్కలు చేయాలని సూచించింది. ఇదిలా ఉండగా, ప్రపంచ దేశాలపై సుమారు 15 శాతం వరకు కొత్త సుంకాలను విధించే ప్రతిపాదన ఈ వారం అమల్లోకి రావొచ్చని అమెరికా ఆర్థిక శాఖ కార్యదర్శి స్కాట్ బెసెంట్ తెలిపారు.

## మరోమారు సోనూసూద్ ఉదారత

**ముంబై,మార్చి5:** కరోనా కష్టకాలంలో నటుడు సోనూసూద్ దేశవ్యాప్తంగా ప్రజలను ఎంతగా ఆదుకున్నారో తెలిసిందే! వలస కార్మికులకు అండగా నిలిచారు. ఎంతో మందికి ఉపాధి చూపించారు. విదేశాల్లో చిక్కుకున్న వారిని ప్రత్యేక విమానాల ద్వారా తమ ఇళ్లకు చేర్చారు. ఇలా ఆపదలో ఉన్న వారికి 'నేనున్నా' అంటూ అండగా నిలుస్తూ.. తనలోని మానవత్వాన్ని చాటుకున్నారు. ఇప్పుడు యుద్ధ పరిస్థితుల కారణంగా విమాన సర్వీసులు రద్దు కావడంతో దుబాయ్‌లో చిక్కుకుపోయిన ప్రయాణికులకు ఆయన సాయం చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అక్కడ ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఉచితంగా వసతి కల్పిస్తామని ప్రకటన చేశారు. ఏ దేశస్థులైనా సరే, ఎలాంటి షరతులు లేకుండా ఈ సదుపాయం ఉపయోగించుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఓ పోస్ట్ చేశారు. 'కష్ట సమయంలో మనసున్న మనిషిగా ముందుకు రావడం ఎంతో అవసరం. సహాయం అవసరమైనవారు ఇన్‌స్టాగ్రామ్ వేదికగా డిటైల్స్‌తో మెసేజ్ చేయండి. మా టీమ్ తక్షణమే స్పందిస్తారు' అని ఆయన పోస్ట్‌లో పేర్కొన్నారు. తనను సంప్రదిస్తే వారికి అక్కడే ఉచిత వసతిని సమకూరుస్తానని ప్రకటించారు.



## తగ్గేదే లేదంటున్న ఇరాన్


**ఇజ్రాయిల్, అమెరికాలకు దీటుగా జవాబు**

**మిస్సైళ్లు, డ్రోన్‌లతో విరుచుకు పడుతున్న ఇరాన్**

**చైనా సహకారంతోనే అంటూ..అంతర్జాతీయ కథనాలు**



**టెహ్రాన్,మార్చి5:** ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా సంయుక్త దాడుల నేపథ్యంలో ఇరాన్ ఇటీవల దీటుగా బదులిస్తోంది. దాడుల్లో ఎక్కడా తగ్గడం లేదు. తమ సుప్రీం నేత అయతుల్లా అలీ ఖమేనీ మృతి అనంతరం మధ్య ప్రాచ్య దేశాలపై ఇరాన్ భీకర దాడులు చేపట్టింది. భారీ ఆయుధాలతో విరుచుకుపడుతూ పశ్చిమాసియా దేశాలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఓవైపు ఇరాన్ వద్ద ఆయుధ నిల్వలు తగ్గిపోతున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. మరోవైపు.. ఇజ్రాయెల్, అమెరికా ఆస్తులే కాకుండా యూఏఈ, ఒమన్, బహ్రెయిన్, సౌదీ అరేబియా వంటి 10 దేశాలపై ఇరాన్ ఏకధాటిగా దాడిచేస్తున్న విధానాన్ని చూస్తే ఆ దేశం వద్ద భారీ క్షిపణులు, డ్రోన్లు ఉన్నాయనే సందేహం తలెత్తకమానదు. అయితే.. దశాబ్దాలుగా ఆ దేశం ఎంతో కృషిచేసి ఇంత భారీఎత్తున ఆయుధ సామగ్రిని నిర్మించుకుంది. మరి ఆ దేశం ఆయుధగారాన్ని పెంచుకోవడంలో చైనా హస్తం ఉందని అంతర్జాతీయ మీడియా కథనాల ద్వారా స్పష్టమవుతోంది. ఆ మీడియా నివేదికల ప్రకారం.. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులకు ముందే ఇరాన్‌కు చైనా ఆయుధాలను సరఫరా చేసినట్టు తెలుస్తోంది. వీటిలో ఆయుధాల్లో షాహిద్ క్లాస్ కామికేజ్ డ్రోన్ల నుంచి ఫత్తాహ్ క్లాస్ హైపర్‌సోనిక్ మిసైల్స్ వరకు ఇరాన్ భద్రతా వ్యూహంలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. సుదూర ప్రాంతాల నుంచి శత్రు దేశాలపై దాడిచేయగల సామర్థ్యాన్ని ఇవి కలిగి ఉంటాయి. అయితే.. ఇరాన్ ఈ ఆయుధాలను అభివృద్ధి చేసుకోవడంలో చైనా పాత్ర ఎంతమేర ఉందనేదానిపై స్పష్టత లేదు. ఇక.. గత శుక్రవారం ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికాలు దాడిచేసి.. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీని హతమార్చిన సంగతి తెలిసిందే. ఆ ఘటన తర్వాత ఇరాన్‌కు ప్రమాదకర ఆయుధాలను, అదనపు రక్షణ ఎలా పొందాలో చైనా వివరించిందని మధ్యప్రాచ్యంలోని ఓ మీడియా సంస్థ నివేదించింది. ఇదిలా ఉండగా.. చైనా తయారుచేసిన సీఎం 302 యాంటీ షిప్ క్షిపణుల కొనుగోలుపై ఇరాన్-చైనా ఒప్పందం



చేసుకోవాలనుకున్నట్టు రాయిటర్స్ తన కథనంలో రాసుకొచ్చింది. ఇక.. ఇరాన్ ప్రస్తుతం ఉపయోగిస్తున్న ఆయుధాలలో ఎక్కువ భాగం ఆ దేశంలోనే ఉత్పత్తి అయినవే అయినప్పటికీ.. వాటిలో చాలావరకు చైనా పాత డిజైన్ల ఉత్పత్తులు లేదా చైనా తయారీ భాగాలపై ఆధారపడి ఇరాన్ రూపొందించుకుని ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అయితే.. కొన్నేళ్లుగా ఇరాన్ ఆయుధగార నిర్మాణంలో చైనా కీలకంగా వ్యవహరిస్తోంది. ఈ నేపథ్యంలో డ్రాగన్ దేశం సాయంలేకుండా.. ఇరాన్ ఇంత పెద్దఎత్తున క్షిపణులు, డ్రోన్ల సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం అసాధ్యమని అంతర్జాతీయ నిపుణులు భావిస్తున్నారు. కాగా.. ఇరాన్‌కు1979-1989 కాలంలో తొలిసారి ఆయుధా లు సరఫరా చేసింది చైనా. పశ్చిమ దేశాలు విధించిన ఆయుధ నిషేధాల నడుమ 1986లో హై 2, సీ 801 యాంటీ షిప్ వ్యవస్థలను నాడు చైనా సరఫరా చేసింది. ఇరాన్‌కు చైనా అతిపెద్ద ఆయుధ సరఫరాదారుల్లో ఒకటని స్టాక్‌హోమ్ పీస్ ఇన్‌స్టిట్యూట్ తెలిపింది. విమానాలు, క్షిపణులు, తుపాకీ వ్యవస్థలు సహా రక్షణ పరికరాలను అందించిందని పేర్కొంది. ఇదిలా ఉండగా.. 2005లో ఇంటర్నేషనల్ ఆటోమిక్ ఎనర్జీ ఏజెన్సీ ఇరాన్ అణు వ్యాప్తి నిరోధక ఒప్పందం పాటించలేదనే కారణంగా ఇరాన్‌కు చైనా ఆయుధ సామగ్రి సరఫరాను నిలిపివేసింది. అమెరికా ఆంక్షలు చైనాఆయుధవిక్రయాలను మరింత నియంత్రించాయి.

# ఇది నిధి వేట కాదు.. అంతకుమించి!

ఒళ్లు గగుర్పొడిచేలా నాగచైతన్య 'వృషకర్మ'..




యువసామ్రాట్ నాగచైతన్య కథానాయకుడిగా, 'విరూపాక్ష' ఫేమ్ కార్తీక్ దండు దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ చిత్రం 'వృషకర్మ'. ఈ సినిమాకు సంబంధించిన గ్లింప్స్ ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. ఒళ్లు గగుర్పొడిచేలా ఉన్న ఈ వీడియో, సినిమాపై అంచనాలను భారీగా పెంచేసింది. ఇది కేవలం నిధి వేట చుట్టూ తిరిగే అడ్వెంచర్ సినిమా మాత్రమే కాదని, దుష్టశక్తులతో కూడిన ఒక మైథలాజికల్ థ్రిల్లర్ అని ఈ గ్లింప్స్ స్పష్టం చేసింది. విడుదలైన వీడియోలో ఒక దుష్టశక్తి ఆవహించిన వ్యక్తి ఒక మనిషి కన్ను పొడిచినట్టు చిత్రపటం గీస్తాడు. అది పూర్తవగానే అతని నోటి నుంచి గబ్బిలం లాంటి భయంకర జీవి బయటకు వచ్చి, ఆ చిత్రపటంలో ఉన్నట్టే ఒక వ్యక్తిని చంపేస్తుంది. "ఒక సాటిలేని శక్తి మేల్కొన్నప్పుడు... సృష్టి దాని గమ్యం తప్పినప్పుడు... విధి తన దారిని తానే ఎంచుకుంటుంది" అనే వాయిస్ ఓవర్ ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ వీడియోలో నాగచైతన్య, మీనాక్షి చౌదరి, జయరాం పాత్రలను కూడా పరిచయం చేశారు.

ఈ సినిమాపై నాగచైతన్య గతంలో చెప్పిన మాటలను ఈ గ్లింప్స్ నిజం చేస్తోంది. "ఇది భారీ వీఎఫ్ఎక్స్‌తో కూడిన మైథలాజికల్ థ్రిల్లర్. నా 15 ఏళ్ల కెరీర్‌లో ఇంత భారీ స్పాన్‌లో సినిమా చేయలేదు" అని చైతన్య గతంలో పేర్కొన్నారు. ఇప్పుడు విడుదలైన వీడియో చూస్తే ఆయన చెప్పింది నిజమేననిపిస్తుంది. ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర (ఎస్వీసీసీ), సుకుమార్ రైటింగ్స్ పతాకాలపై బీవీఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. నీల్ డి కున్హా సినిమాటోగ్రఫీ, అజనీశ్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తుండగా, జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటర్‌గా పనిచేస్తున్నారు.



# వారం ముందే ఉస్తాద్ భగత్ సింగ్

పవర్ స్టార్ పవన్ కల్యాణ్, డైరెక్టర్ హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'. ఈ సినిమా కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్న అభిమానులకు చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఒకేసారి రెండు అదిరిపోయే అప్‌డేట్స్ ఇచ్చింది. ముందుగా ప్రకటించిన తేదీ కంటే వారం ముందే ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు ప్రకటించి, ఫ్యాన్స్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సోషల్ మీడియా వేదికగా ఈ విషయాన్ని వెల్లడించింది. ముందుగా ఈ నెల 26న విడుదల చేయాలని భావించిన ఈ చిత్రాన్ని, ఇప్పుడు వారం ముందుకు జరిపి 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. "మా ఉస్తాద్ బాక్సాఫీస్ వద్ద భారీ సంబరాలు మొదలుపెట్టడానికి వారం ముందే వస్తున్నారు" అంటూ చేసిన పోస్ట్ వైరల్‌గా మారింది. విడుదల తేదీ మార్పునకు ఒకరోజు ముందే ఈ చిత్ర బృందం మరో కీలక ప్రకటన చేసింది. ఈ సినిమాకు సంగీత దర్శకుడిగా దేవిశ్రీ ప్రసాద్ (డీఎస్పీ) పనిచేస్తుండగా, ఇప్పుడు నేపథ్య సంగీతం (దీ+వీ) బాధ్యతలను స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ తమన్‌కు అప్పగించినట్లు తెలిపింది. దీంతో ఈ సినిమాకు ఇద్దరు అగ్ర సంగీత దర్శకులు పనిచేయనుండటం విశేషం. ఈ మార్పుపై మైత్రీ మూవీ మేకర్స్ ఒక అధికారిక ప్రకటన విడుదల చేస్తూ స్పష్టతనిచ్చింది. 'ఉస్తాద్ భగత్ సింగ్' నుంచి వచ్చిన పాటలకు అద్భుతమైన స్పందన వచ్చిందని, డీఎస్పీ అద్భుతమైన పాటలు ఇచ్చారని ప్రశంసించింది. అయితే, నేపథ్య సంగీతం కోసం డీఎస్పీకి ఫైనల్ రీల్స్ పంపడంలో తమ వైపు నుంచి ఆలస్యం జరిగిందని నిర్మాణ సంస్థ అంగీకరించింది. దీనివల్ల ఆయన ఇతర కమిట్‌మెంట్ల కారణంగా సమయం కేటాయించలేకపోతున్నారని తెలిపింది. ఈ క్రమంలోనే డీఎస్పీతో చర్చించి, ఇద్దరి పరస్పర అంగీకారంతో నేపథ్య సంగీతం బాధ్యతలను తమన్‌కు అప్పగించినట్లు స్పష్టం చేసింది. ఇకపై ఈ చిత్రానికి పాటలను డీఎస్పీ అందిస్తుండగా, నేపథ్య సంగీతాన్ని తమన్ సమకూర్చనున్నారు. సినిమా నిర్మాణంలో ఎలాంటి జాప్యం జరగకుండా ఉత్తమ ఫలితం అందించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చిత్ర యూనిట్ పేర్కొంది. ఇద్దరు అగ్ర సంగీత దర్శకులు ఒకే సినిమాకు పనిచేయడం అభిమానులకు పండగ లాంటి వార్త అని, థియేటర్లలో ఇది ఒక మర్చిపోలేని అనుభూతిని ఇస్తుందని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేసింది.

# అంచనాలు పెంచుతున్న 'మృత్యుంజయ్'



'మృత్యుంజయ్' .. అంటే మృత్యువును జయించినవాడు అని అర్థం. టైటిల్ పరంగా చూసుకుంటే ఇది చాలా కుతూహలాన్ని రేకెత్తించేదే అని చెప్పాలి. అలాంటి టైటిల్ తో ఇప్పుడు ప్రేక్షకులను పలకరించడానికి శ్రీవిష్ణు రెడీ అవుతున్నాడు. హుస్సేన్ షా కిరణ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా, రేపు థియేటర్లకు రానుంది. సందీప్ గుణ్ణం - వినయ్ చిలకపాటి నిర్మించిన ఈ సినిమాలో, శ్రీవిష్ణుకి జోడీగా రెబా మోనికా జాన్ కనిపించనుంది.

శ్రీ విష్ణు - రెబా మోనికా జాన్ కలిసి చేసిన రెండో సినిమా ఇది. గతంలో వీరి కాంబినేషన్ లో వచ్చిన 'సామజవరగమన' సూపర్ హిట్ గా నిలిచింది. ఆ తరువాత రెబా మోనికా జాన్ ఒకటి రెండు తెలుగు సినిమాలలో అతిథి పాత్రలలో మెరిసింది అంతే. తమిళ .. మలయాళ సినిమాలతో మాత్రం బిజీగానే ఉంది. ఇక ఈ మధ్యనే కన్నడ సినిమాలను లైన్లో పెడుతోంది. ఈ నేపథ్యంలో ఆమె శ్రీవిష్ణుతో కలిసి ఈ సినిమా చేసింది. సస్పెన్స్ తో కూడిన క్రైమ్ థ్రిల్లర్ ఇది. ఒక పాప చుట్టూ కథ తిరుగుతుందని అంటున్నారు. ఆసక్తికరమైన కథాకథనాలతో .. అనూహ్యమైన మలుపులతో ఈ సినిమా కొనసాగుతుందని అంటున్నారు. కాలభైరవ అందించిన నేపథ్య సంగీతం హైలైట్ గా నిలిచిందని చెబుతున్నారు. ఈ సినిమాతో శ్రీవిష్ణు - రెబా జోడీకి మరో హిట్ పడటం ఖాయమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# 'క్రేజీ కల్యాణం'లో బాల్ రాజ్‌గా.




నరేష్ వీకే, అనుపమ పరమేశ్వరన్, తరుణ్ భాస్కర్, రాజ్ వెడ్స్ రాంబాయి ఫేమ్ అఖిల్ ఉడ్డెమారి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా క్రేజీ కల్యాణం. ఈ చిత్రాన్ని యారో సినిమాస్ బ్యానర్ పై బూసమ్ జగన్ మోహన్ రెడ్డి నిర్మిస్తున్నారు. దర్శకుడు బద్రప్ప గాజుల రూపొందిస్తున్నారు. హోలీ పండుగ సందర్భంగా 'క్రేజీ కల్యాణం' మూవీ నుంచి టాలెంటెడ్ యాక్టర్ తరుణ్ భాస్కర్ నటించిన బాల్ రాజ్ క్యారెక్టర్ ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో తరుణ్ భాస్కర్ సూపర్ మ్యాన్ లా మంచి జోష్ లో కనిపిస్తున్నారు. పెళ్లి చుట్టూ సాగే ఆసక్తికరమైన కథతో పూర్తి ఎంటర్‌టైన్‌మెంట్‌తో సాగే చిత్రమిది. తెలంగాణలోని పలు గ్రామీణ ప్రాంతాల్లో 'క్రేజీ కల్యాణం' సినిమా చిత్రీకరణ జరిపారు. సురేష్ బొబ్బిలి ఈ సినిమాకు సంగీతాన్ని అందిస్తున్నారు.

# తమిళ అమ్మాయి కొరియా టూర్.. మేడ్ ఇన్ కొరియా ట్రైలర్ విడుదల




మీకు అత్యంత సన్నిహితులైన వ్యక్తులే మీ మనసుని ఎక్కువగా పరీక్షిస్తారంటూ తన కలల ప్రపంచంలోని పరిస్థితుల గురించి పంచుకుంటోంది హీరోయిన్ ప్రియాంక అరుళ్ మోహన్. చిన్న గ్రామంలో కలలు కంటూ.. ట్రైన్ ఎక్కైనా కొరియా వెళ్తానంటూ మొదలైన తన ప్రయాణం ఎలా సాగిందో తెలియాలంటే 'మేడ్ ఇన్ కొరియా' చూడాల్సిందే. క్రాస్ కల్చర్ డ్రామా నేపథ్యంలో ఈ చిత్రాన్ని రా.కార్తిక్ తెరకెక్కించారు. ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ ఒరిజినల్స్‌లో భాగంగా రూపొందిన ఈ సినిమా ఈ నెల 12 నుంచి ప్రసారం కానుంది. ఈ సందర్భంగా అధికారిక ట్రైలర్‌ను ఆవిష్కరించింది నెట్‌ఫ్లిక్స్. 'కొన్నిసార్లు మీరు ఊహించని వ్యక్తుల నుంచి ప్రేమని పొందుతారు.. కొరియా పట్ల నాకున్న ప్రేమ నన్ను నేను తెలుసుకునేలా చేసింది' లాంటి ఆసక్తికరమైన డైలాగులు.. కొరియాలో ఎదురైన చేదు అనుభవాల ప్రియాంక సన్నివేశాలతో ఆకట్టుకునేలా ఉందీ ట్రైలర్. ఈ సినిమాలో దక్షిణ కొరియా నటుడు పార్క్ హై జిన్ కీలకపాత్ర పోషిస్తున్నాడు. ఓ తమిళ అమ్మాయి కొరియా వెళ్లిన నేపథ్యంతో రూపొందిందీ చిత్రం.



# పెళ్లి ప్రయత్నాల్లో పూజా తల్లితండ్రులు!

బుట్టబొమ్మ పూజాహెగ్డే వృత్తిగత జీవితం గురించి చెప్పాల్సిన పనిలేదు. బాలీవుడ్ నుంచి సౌత్ కి మళ్లీ కంబ్యాక్ అయిన తర్వాత ఒక్కొక్కటిగా అవకాశాలు అందుకుంటుంది. టాలీవుడ్ పక్కన బెట్టినా కోలీవుడ్ మాత్రం అక్కున చేర్చుకుని ఆదరిస్తుంది. ఈ క్రమంలోనే పూజాహెగ్డే పేరు మీడియాలో వైరల్ అవుతుంది. లేదంటే? అమ్మడు పేరు కనుమరుగైపోయేది. కోలీవుడ్ అవకాశాలతో మెల్లగా మళ్లీ టాలీవుడ్ లోనూ బిజీ అవ్వాలని చేయని ప్రయత్నం లేదు. పాత పరిచయాలతో మళ్లీ అవకాశాలు అందుకునే చర్యలు చేపట్టింది. ఇదంతా ప్రొఫెషనల్ లైఫ్. మరి అమ్మడి వ్యక్తిగత జీవితం ఎలా ఉంది? అంటే ఓ ఇంట్రెస్టింగ్ విషయం వెలుగులోకి వచ్చింది. పూజాహెగ్డే కి తల్లిదండ్రులు పెళ్లి కొడుకుని వెతికే పనిలో పడ్డట్లు తెలుస్తోంది. అమ్మడి వయసు ఇప్పటికే 35 ఏళ్లు నిండటంతో పెళ్లి చేసుకోమని ఇంట్లో తల్లిదండ్రులు ఒత్తిడి చేస్తున్నారుట. కొన్ని నెలలలుగా ఈ ఒత్తిడి మొదలైన నేపథ్యంలో తాజాగా పెళ్లి విషయంలో సంబంధాలు చూడండని చెప్పిందిట. డాడ్ మంజునాథ్ హెగ్డే..మామ్ లతా హెగ్డే ఓ పెద్ద వ్యాపారవేత్త కుటుంబం నుండి సంబంధాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిసింది. ముంబైకి చెందిన బిజినెస్‌మెన్‌తో ఆమె పెళ్లి ఉండవచ్చని వార్తలొస్తున్నాయి. ాశ్రీంశీ =ఘుస - నటనకే పరిమితం కాదు.. నిర్మాణ రంగంలో హీరోయిన్ల కొత్త ట్రెండ్ మరి ఈ ప్రచారంలో నిజానిజాలు తేలాల్సి ఉంది. పూజాహెగ్డే మనసులో ఎవరైనా ఉన్నారా? లవ్..రిలేషన్ షిప్ అంటూ కొందరి పేర్లు గతంలోనే తెరపైకి వచ్చాయి. దివంగత నటుడు నవినోద్ మెహ్రా కుమారుడు, నటుడు రోహన్ మెహ్రా సన్నిహితంగా ఉంటుందనే ప్రచారం జరిగింది. వీరిద్దరూ పలుమార్లు ముంబైలో కెమెరా కంటికి చిక్కారు. 2024 ఏప్రిల్‌లో పూజా తల్లిదండ్రులతో కలిసి రోహన్ లంచ్‌కు వెళ్లడం సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీసింది. అటుపై –కిసీకా భాయ్ కిసీకా జాన్– షూటింగ్ సమయంలో సల్మాన్ ఖాన్ తోనూ ప్రేమలో ఉందనే ప్రచారం జరిగింది. పూజాహెగ్డే సోదరుడు రిషబ్ హెగ్డే పెళ్లికి సల్మాన్ అటెండ్ అవ్వడం అప్పట్లో చర్చనీయాంశం అయింది. అలాగే కర్ణాటకకు చెందిన ఓ క్రికెటర్‌ను పెళ్లాడుతుందనే కథనాలు వైరల్ అయ్యాయి. చివరిగా బాలీవుడ్ యువ నటుడు ఇషాన్ క ట్టర్ తోనూ అమ్మడు సన్నిహితంగా దిగిన ఫోటోలు ఎన్నో సందేహాలకు తావిచ్చాయి. ఇద్దరు కలిసి ట్రిప్పులకు వెళ్లడం, సరదాగా గడపడం వంటివి చూసి సంథింగ్ సంథింగ్ నడుస్తుందనే ప్రచారం జరిగింది. అయితే ఈ ప్రచారాలపై పూజాహెగ్డే ఏనాడు స్పందించకపోవడంతో? ఇవన్నీ కల్పిత కథనాలగా బాలీవుడ్ మీడియా తుదిగా పేర్కొంది. ప్రస్తుతం పూజాహెగ్డే తమిళ, హిందీలో కలిపి నాలుగు సినిమాల్లో నటిస్తోంది. వీటిలో దుల్కార్ సల్మాన్ హీరోగా ఓ తెలుగు సినిమా